ప్రజాశక్తి ఆదివారం అనుబంధం
జూలై 25, 2010
Beijing 2008
ఆటల రారాణి
సైనా

# హ్యాపీబర్త్‌డే

(2010 జులై 25 నుంచి
2010 జులై 31 వరకు)

**డి. మీనా సాహితి**
1సం॥, జులై-2009
మాధవి-వెంకటనారాయణ
నాగోల్-హైదరాబాద్



**ఎన్. సందీప్**
4సం॥,జులై-29
పద్మ-లక్ష్మణ్
యాచారం-రంగారెడ్డి

**ఎన్.నిక్షయ్ నరసింహ**
1సం॥, జులై-30
నవత-శ్రీధర్‌గుప్త

**ఎన్. విలాసిని**
జూన్-26
మాధవి-సుధాకర్
ఎద్దుమైలారం-మెదక్



**ఓ. కీర్తన**
1సం॥, జులై-25
ఆదిలక్ష్మి-తిరుపతిరావు
పామూరు-ప్రకాశం

**టి. హర్షవర్ధన్**
జులై-25
క్రాంతికుమారి-మాధవరావు
కొత్తగూడెం-ఖమ్మం

**కె. రోహిత్**
1సం॥,జులై-29
అనిత-గోవర్ధన్‌రావు
బిర్జీలవారితోట-ఖమ్మం

**కె.శశ్యశ్రీ**
4సం॥, జులై-2006
శైలజ-షణ్ముఖం
కర్నూలు

**కె.శ్రీనిధిగౌడ్**
జులై
పావని-వెంకటేష్‌గౌడ్
ఉత్నూరు-మ॥నగర్

## ఆహ్వానం

మీ చిన్నారులకు కూడా ఇలా పుట్టిన రోజు శుభాకాంక్షలు చెప్పాలని ఆశ పడుతున్నారా! అయితే ఆలస్యం ఎందుకండి! వెంటనే పోస్ట్ కార్డు తీసుకోండి. దాని మీద మీ బాబు- పాప పేరు , పుట్టిన తేదీ, నెల, సంవత్సరం, ఊరు , తల్లిదండ్రుల వివరాలు రాసి పోస్ట్ చేయండి. అన్నట్టు కార్డు పై కలర్ ఫొటో అతికించడం మరువకండి. అయితే మీ చిన్నారి వివరాలను 15 రోజుల ముందుగానే మాకు అందేవిధంగా పంపగలరు.


మా చిరునామా
హ్యాపీ బర్త్‌డే, ప్రజాశక్తి ప్లాట్ నెం. 21/1,
ఎం.హెచ్ భవన్
ఆజామాబాద్ ఇండస్ట్రియల్ ఏరియా, బాగ్‌లింగంపల్లి,
హైదరాబాద్-500 020
email-
venkateshcartoon@gmail.com

ENTERED

మనలో మాట

# గవ్వ - గుర్తు

**మంచో చెడ్డో...**

చిన్నదో పెద్దదో ...

తెగడుతూనో పొగడుతూనో ...

దాని పేరు స్మరిస్తూనే వుంటాం. ఎక్కడికెళ్లినా అది కావాల్సిందే. ఏది కొనాలన్నా అది వుండాల్సిందే. అది మన చేతిలో లేనప్పుడు తిట్టుకుంటాం. వున్నప్పుడు ఇంకాసిని వుంటే బాగుండనుకుంటాం. అది చేతిలో లేకపోతే ఎవ్వరికీ లెక్కలో వుండం. మన చేతిలో ఎన్ని కోట్లున్నా తోకలాగా వీటిని తగిలించాల్సిందే. లేకపోతే ఎదుటోడికి అర్థంకాదు మరి. లెక్కల మాష్టారికైతే దీని విషయంలో మరీ పట్టింపులెక్కువ. దీనితో కలిపి చెప్పకపోతే పిల్లకాయలకు మొట్టికాయలేసేస్తారు. 'ఏంటవి? రాళ్లా రప్పలా?' అంటూ కేకలేస్తారు. ఇంత ఉపోద్ఘాతం రూపాయి గురించే. మన మనసుల్లో.. జేబుల్లో ఎప్పుడూ ఒక మూలన ... కుక్కిమంచంలో అవ్వలా పడుంటుంది. అలాంటి రూపాయి ఈ మధ్య ఒక్కసారిగా పత్రికలకెక్కింది. పేజీలకు పేజీలు ఆక్రమించేసింది. టీవీల్లో మార్మోగిపోయింది. బ్రేకింగ్ న్యూస్ అయ్యింది. ఎందుకంటే రూపాయికి 'గుర్తు' వచ్చిందిగా. అంత హడావిడీ అందుకేనంట. ఈ 'గుర్తు'తో మన రూపాయికి డాలర్ సరసన స్థానం లభిస్తుందంట. మరికొద్ది రోజుల్లోనే ఈ 'గుర్తు' ప్రపంచవ్యాప్తంగా వాడుకలోకొస్తుందంట. ఏలికలు ఊదరగొట్టేశారు. అదేదో ఘనకార్యం సాధించినట్టు పోజు పెట్టేశారు.

కానీ...అదే రూపాయిని స్కూలు పిల్లవాడి చేతిలో పెడితే! దీంతో ఒక చాక్లెట్ కూడా రాదే అంటాడు. గృహిణికిస్తే కరివేపాకు కట్ట కూడా రాదే అంటుంది. ఉప్పులు..పప్పులు...కూరగాయలు...అన్నిటికీ రెక్కలొచ్చేశాయ్. ఆకాశంలో షికార్లు కొడుతున్నాయ్. గుండెల్లో దడ పుట్టిస్తున్నాయ్. వాటిని అందుకోలేక కొనలేక తినలేక ...తిప్పలే తిప్పలు. బాధలే బాధలు. వీటి పుణ్యమా అని దశాబ్దం కిందటి కార్టూన్లు కళ్లల్లో మెదులుతున్నాయ్. సంచి నిండా రూపాయలు తీసుకెళ్లి జేబుడు టపాసులతో తిరిగొచ్చే వ్యంగ్య చిత్రాలు చూసి అప్పట్లో తెగ నవ్వుకున్నాం. ఇవాళ అదే నిజమైంది. సంచి నిండా డబ్బులు తీసుకెళ్లినా చేతి నిండా సరుకులు రావట్లా. బియ్యం భయపెడుతున్నాయి. కందిపప్పు కంగారు పెడుతోంది. మిర్చి ఘాటెక్కాయి. ఉల్లి కన్నీరు పెట్టిస్తోంది. బస్సు టికెట్టు రేటు వుండేకొద్దీ పెరుగుతోంది. ఆటో మీటరు గిర్రున తిరుగుతోంది. గ్యాసు బండ బరువెక్కింది. పిల్లవాడి ఫీజు కట్టాలంటే ఇంటావిడ మెడ బోసిపోతోంది. వీటిలో ఎలాంటి మార్పూ లేదు.

మరి...రూపాయికి కొత్తగా గుర్తు వచ్చినంత మాత్రాన ఏం ఒరిగిందంటే... ఏమీ లేదు. అందమైన గీతలతో 'గుర్తు' ఇచ్చుకున్నంత మాత్రాన మన గీతలేం మారలా. అవే బాధలు. అవే గాధలు. ఓవైపు పెరిగే ధరలు. మరోవైపు పడిపోయే రూపాయి. మధ్యలో 'గుర్తు'ల మేళాలు, తాళాలు. గుడ్డి గవ్వకు మెరుగులు అద్దడమంటే ఇదేనేమో! రూపాయి గుర్తు కోసం పడిన పాట్లేవో దాని విలువ పెంచడానికి పడితే బాగుండేది!

★

## ఈ సంచికలో....


| | | |
|---|---|---|
| టపా | ... | 2 |
| నవ్వుల్ పువ్వుల్ | ... | 3 |
| కవిత్వమ్ | ... | 6 |
| రుచి | ... | 7 |
| క్రైమ్‌కథ | ... | 10 |
| తెల్సా | ... | 11 |
| చూద్దామా | ... | 12 |
| అట్టమీది కథ | ... | 14 |
| కొత్త పుస్తకాలు | ... | 17 |
| కథ | ... | 18 |
| తెలుసుకుందామా | ... | 20 |
| బాలనేస్తాలు | ... | 22 |


## ఇంకా...

స్ఫూర్తి ... 4

మార్గం చూపిన మహాగ్రంథం

సినిమా ... 8

సినిమాను గట్టెక్కించే 'ప్రమోషన్లు'





మాటలకోట ... 24



## అభివృద్ధిలోనూ ఆదర్శ దేశమే

జులై 11 ప్రజాశక్తి ఆదివారం అనుబంధంలో విజ్ఞాన వీచికలో 'జనాభివృద్ధికి ఓ రోజు' చదివాం. ప్రపంచంలోనే అతి ఎక్కువ జనాభా గల రెండవ దేశంగా భారత్ పేరు పొందింది. 120 కోట్లకు పైగా ఉన్న జనగణన మన రాష్ట్రపతి నమోదుతో దేశ వ్యాప్తంగా 15వ జన గణనను ప్రారంభించడం తెలిసిందే. జనాభా లెక్కల్లో చైనాని ఆదర్శంగా తీసుకున్న మన దేశం అభివృద్ధి విషయాల్లో కూడా తీసుకుంటే బాగుంటుంది. ఈ వ్యాసం అందించిన కాకర్లమూడి విజయ్‌కి అభినందనలు.

**కామిడి సతీష్‌రెడ్డి, పరకాల.**

## 'అమ్మ' అందరికీ స్ఫూర్తి

చాలా నవలలు, కథలు, వ్యాసాలు వస్తుంటాయి పోతుంటాయి. కానీ కొన్ని శాశ్వతంగా వుండిపోతాయి. అటువంటిదే 'అమ్మ' నవల. ప్రపంచ వ్యాప్తంగా ఎక్కువ ప్రింటులు అయిన పుస్తకం ఇది. శ్రామికులు వున్నంత వరకు ఈ పుస్తకం జీవించి వుంటుంది. అమ్మ నవల కార్మిక వర్గ పోరాటాలకు సైద్ధాంతిక పునాది. అటువంటి నవల ప్రముఖ రచయిత్రి చాగంటి తులసి గారికి మాత్రమే కాదు అందరికీ స్ఫూర్తి. 'మనలోమాట' వాస్తవానికి దర్పణం పట్టింది. రాజులు, రాజ్యాలు పోయినా వాటిని పొగుడుతూ కీర్తించడం తగదు.

**టి. శ్రీరామ్మూర్తి, గాజువాక.**

## గమ్మత్తైన గ్రామ సింహాలు

జులై 11 నాటి స్నేహ 'అట్టమీది కథ'గా 'రేటింగ్ రేసు తిరకాసు' ఆలోచింపజేసింది. రేటింగ్ నిర్ణయంలోనూ నిర్మాణాత్మక సంస్కరణలు అమలు చేస్తే మంచిది. 'సినిమా కబుర్లు' బావున్నాయి. 'బాలనేస్తాలు'లో డబ్బాలో చిలుక తయారీ చక్కగా అందించారు. హెనాన్ రాష్ట్రంలో ప్రదర్శించిన 'పులితోలు సింహం జూలు'తో గ్రామ సింహాలు గమ్మత్తు లుక్కునిచ్చాయి. 'తెల్సా'లో ఎదురైన బుల్లి ఏనుగు ఆరోగ్యంగా పెరిగి పెద్దవ్వాలని మనస్ఫూర్తిగా కోరుకుందాం. స్ఫూర్తి ద్వారా ప్రఖ్యాత నవల మాక్సిమ్ గోర్కీ 'అమ్మ'ను జ్ఞాపకం తెచ్చుకునే సదవకాశం కల్పించారు. 'వికాసం' ద్వారా తలకు మించిన భారం పనులు నెత్తిన వేసుకోకుండా, జీవన గీతాన్ని కాస్త ఉల్లాసంగా, ఉత్సాహంగా ఆలపించుకునేలా తీర్చిదిద్దుకోవాలని అవగతం చేసుకున్నాం. రాయలకాలంలో రతనాలు రాసులుగా పోసి అమ్మితే, ఇప్పుడు రోశయ్య పుణ్యమా అని సారా ప్యాకెట్లు అమ్ముతున్నారు. ఎవరన్నారు ఇది రాయల కాలం కాదని. ఇది అందరిమాట కూడా.

**నేమాన సుభాష్ చంద్రబోస్, ఇలిసిపురం.**

## వారికి వారే సాటి

రామ రాజ్యం, రాయల రాజ్యం మన రాష్ట్రానికి రావాలి. ఇప్పుడున్న భరత రాజ్యం గిన్నిసు బుక్కు ఎక్కుతుందేమో. కెనడా విశేషాలు బాగున్నాయి. ఈవారం వంటలు రుచికరంగా లేవు. ఆనాటి క్యారెక్టర్ యాక్టర్లు వారికి వారే సాటి. మాటల కోట కట్టడం కష్టంగా వుంది కావూరి గారు. తులసి 'అమ్మ' ప్రేమ అంతులేనిది.

**వాస్తు రామచంద్ర, నెల్లూరు.**

## ఆటలు వద్దు చదువులు ముద్దు

ఆదివారం ప్రజాశక్తిలో ప్రచురించిన అట్టమీద వ్యాసం బాగుంది. చిన్న పిల్లల ఆటలు, పాటలు వారి తల్లిదండ్రులకు ఆనందం కలిగించినా రాబోవు కాలంలో వారి జీవితాలపై తీవ్ర ప్రభావం చూపుతాయి. ఈనాడు టీవీ, సినిమాల్లో చిన్న పిల్లలతో వేషాలు, డాన్సులు, పాటలు పాడించడం బాగున్నా, చదువుకునే వయసులో వారి మనసును మళ్లించి చవుదుపై శ్రద్ధ తగ్గిపోవడానికి కారణం అవుతున్నాయి. ప్రభుత్వం తక్షణం వీటిపై చర్యలు తీసుకొని వేసవి శెలవుల్లో మాత్రమే వీటికి అనుమతినివ్వాలని ఆశిద్దాం. మీనాక్షి ఆలయం అందాల కనువిందు చేసింది. చాలా విషయాలు తెలుసుకున్నాం. "చైనాను అనుకరిద్దాం" వ్యాసం ద్వారా అధిక జనాభా కలిగిన చైనా అభివృద్ధి పథంలో ముందుండి, అక్కడి వనరులను పూర్తి స్థాయిలో వినియోగించుకుని వ్యవసాయం, వ్యాపారం, విద్య, వైద్యం, ఉపాధి రంగాలలో నూతన శకానికి నాంది పలికి ప్రపంచ దేశాల్లో చైనా వస్తువులు వాడని వారు వుండరు అని నిరూపించగలిగింది. అందుకే గ్రేట్ వాల్ ఆఫ్ చైనా.

**డి.వై. నాగరాజు, గణపవరం, గుంటూరు.**

## అలరించిన కెనడా

జూన్ 11 నాటి సంచికలో కట్టిపడేసే కెనడా విశేషాలు అలరించాయి. ఉత్తర అమెరికా ఖండంలో కెనడా, మెక్సికో, వెస్టిండీస్, అమెరికా సంయుక్త రాష్ట్రాలనేక భాగాలున్నాయి. కాని స్టేట్స్ అంటే అమెరికా అనే భావం కలుగుతుంది. అయితే ఈ కెనడాలో టవర్స్, పార్కులు, వాణిజ్య కేంద్రాలు చారిత్రాత్మకమైనవి. అమెరికాకు కెనడాయే తలమానికం.

**ఆచార్య నూతి నారాయణ రావు, గద్దిఅన్నారం.**

## చక్కటి సినీ విమర్శ

ప్రజాశక్తి ఆదివారం అనుబంధం పాఠకుల అనుబంధం. 'సినిమా కబుర్లు'లో 'మసకబారిన క్యారెక్టర్ పాత్రలు' వ్యాసం నేను పరిశీలనగా చదివి రాస్తున్నాను. నేటి సినిమాలపై మంచి విమర్శ. నాటి నుండి నేటి వరకు సినిమాల్లోని క్యారెక్టర్ ఆర్టిస్టుల పాత్రలు చూస్తే తెలకపల్లి రవిగారు చెప్పినట్లు ప్రేక్షకులపై చెరగని ముద్ర వేసేటట్లు వున్న పాత్రలు చాలా తక్కువే. కారణం హీరోలకు శ్రుతిమించిన ప్రాధాన్యత ఇవ్వడమే. ఇతర పాత్రలను సహించకపోవడం వల్ల ఆయా పాత్రలను కత్తిరించి వేస్తున్నారు. హీరోలను ప్రాధాన్యంచేస్తూ హీరోయిన్లను కూడా తరచూ మారుస్తున్నారు. దీనివల్ల నవరసభరితంగా వుండవలసిన తెలుగు సినిమాలు మూస ధోరణిలో వుంటున్నాయి. వైవిధ్య భరితమైన పాత్రలకూ, నటనకూ అవకాశాలు కుదించుకుపోతున్నాయి. మంచి సినిమాకు ప్రేరణను ఇవ్వలేకపోతున్నాయి నేటి ధోరణులు. కుటుంబ సంబంధాలు, మానవీయ విలువలు అడుగంటిపోతున్న నేటి తరుణంలో సినీ ప్రేక్షకుల ఆవేదన, ఆందోళన ఈ వ్యాసం ద్వారా పాఠకులకు అర్థం అవుతుంది. రవిగారికి అభినందనలు.

**పి.రాకేష్ మనోహర్, మంగళగిరి.**

★

# నవ్వుల్ - పువ్వుల్

## రెడ్ హ్యాండెడ్

(రాజు ఓ దొంగను పట్టుకుంటాడు)

**రాజు:** రవీ, దొంగ చేతులకు ఎరుపు రంగు వేద్దాం.
**రవి:** ఎందుకని?
**రాజు:** ఎందుకేంట్రా ఫూల్! అప్పుడే కదా పోలీసులతన్ని రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నామని చెప్పుకోగలరు.



## మరో అధ్యాయం



**గీత:** మూడవ ప్రపంచ యుద్ధం వస్తే ఏమౌతుందిరా పవన్?
**పవన్:** ఆ ...ఏముందీ! మన సోషల్ టెక్స్ట్ బుక్‌లో మరో అధ్యాయం చేరుతుందంతే.

## ఏం తెల్సు?

**టీచర్:** రాణీ! నీకు 18వ శతాబ్దం గురించి ఏమైనా తెల్సా?
**రాణి:** తెలుసు టీచర్.
**టీచర్:** ఏం తెల్సు?
**రాణి:** అప్పటివారంతా చనిపోయారని.



## ఎక్కువైందా?

**హరీష్:** డాక్టర్! మీరే నన్ను కాపాడాలి. ఇందాకటి నుంచి చేతులు ఒకటేమని వణుకుతున్నాయి.
**డాక్టర్:** ఏం బాగా తాగారా?
**హరీష్:** అబ్బే లేదండీ. నేను గ్లాసుల్లో పోసుకున్నదాంట్లో చాలా వరకు ఒలికిపోయిందండీ.

## నిద్రమాత్ర

**పనివాడు:** అయ్యా! తొందరగా లేవండీ.
**యజమాని:** హా....ఏంటయ్యా...ఏం కొంప మునిగిపోయిందని నిద్ర లేపుతున్నావ్?
**పనివాడు:** అయ్యా మీరు నిద్రమాత్ర వేసుకోవడం మర్చిపోయారు.

## అన్నదానం

**రఘు:** మా అన్నయ్య రోజుకి ఎంతమందికి అన్నదానం చేస్తాడో? వేలాదిమంది ఆయన చేతులమీదుగా తింటారు తెల్సా!
**రహీం:** ఏం మీ అన్నయ్య సంఘసేవకుడా?
**రఘు:** లేదు హోటల్లో బేరర్.

## కష్టజీవి

**తండ్రి:** మీ క్లాసులో బాగా కష్టపడేవాడు ఎవర్రా?
**కొడుకు:** నేనే నాన్నా.
**తండ్రి:** ఎలా?
**కొడుకు:** ఎలాగేంటి నాన్నా? క్లాసులో ఎప్పుడూ నిలబడి వుండేది నేనే కదా.

## భక్తి

**కూతురు:** అమ్మా! పక్కింటి ఆంటీకి భక్తి ఎక్కువనుకుంటానే?
**తల్లి:** ఏం ఎందుకలా అన్నావ్?
**కూతురు:** ఎందుకేంటమ్మా... ఆమె అడిగినదానికి నేను సమాధానం చెప్పినప్పుడల్లా 'ఓ మై గాడ్' అంటుంది.

## సూచనలు

**డాక్టర్:** వెరీ గుడ్. మీరు చాలా త్వరగా కోలుకుంటున్నారు.
**రోగి:** అవునా డాక్టర్. నేను ఆ మందుల సీసామీద రాసిన సూచనల్నే పాటిస్తున్నా. బహుశా అందుకనేనేమో.
**డాక్టర్:** దాని మీద ఏం రాసుంది?
**రోగి:** సీసా మూతిని గట్టిగా బిగించండి అని.

## నాకు వదిలేయ్

**రోగి:** డాక్టర్! నాకేదో భయంగా వుంది. నన్ను నేను చంపుకుంటున్నట్టు భయంగా వుంది.
**డాక్టర్:** నీకెందుకయ్యా అంత శ్రమ. ఆ పనేదో నాకు వదిలేయ్.

-కె.సాహిల్

జోక్స్ బాగా వేస్తారా? మరైతే ఆలస్యం ఎందుకు! కార్డు మీద రాసి పంపండి. పాఠకులను కడుపుబ్బ నవ్వించండి. మా చిరునామా:
స్నేహ, ప్రజాశక్తి దినపత్రిక, ఎం.హెచ్.భవన్, ప్లాట్‌నెం.21/1, ఆజామాబాద్, ఇండస్ట్రియల్ ఏరియా, హైదరాబాద్

స్ఫూర్తి

- మహాత్మా గాంధీ



# మార్గం చూపిన మహాగ్రంథం

ఆరవ ఏట నుంచి ప్రారంభించి పదహారు సంవత్సరాల వయస్సు వచ్చేదాకా విద్యాధ్యయనం కావించాను. కాని పాఠశాలలో అప్పటిదాకా మతాన్ని గురించిన బోధ జరగలేదు. కాని అక్కడి వాతావరణం వల్ల అలాంటి కొత్త శిక్షణ లభించింది. ఇక్కడ ధర్మం అంటే ఆత్మబోధ లేక ఆత్మ జ్ఞానమను విశాల అర్థాన్ని పాఠకులు గ్రహించుదురు గాక. వైష్ణవ సంప్రదాయంలో జన్మించడం వల్ల దేవాలయం వెళ్ళే అవకాశం నాకు తరచుగా లభిస్తూ వుండేది. కాని ఆ కోవెల అంటే నాకు శ్రద్ధ కలుగలేదు. దాని వైభవం నాకు బోధపడలేదు. అచట కొంత అవినీతి జరుగుతున్నదని విని దానియెడ ఉదాసీనత ఏర్పడింది. రామాయణ పారాయణం ప్రభావం నామీద అమితంగా పడింది. మా తండ్రిగారు జబ్బు పడ్డప్పుడు కొంతకాలం పోరుబందరులో వున్నాం. అక్కడ గల రామాలయంలో రోజూ రాత్రిపూట రామాయణం వింటూ వుండేవాణ్ణి.

కొద్ది నెలల తరువాత మేము రాజకోటకు వచ్చాము. అక్కడ రామాయణ కాలక్షేపానికి అవకాశం చిక్కలేదు. కాని ప్రతి ఏకాదశి నాడు భాగవత పారాయణం జరుగుతూ వుండేది. నేను అప్పుడప్పుడు భాగవతం విందామని వెళ్ళేవాణ్ణి. ఆ పౌరాణికుడు జనాన్ని ఆకర్షించలేకపోయారు. భాగవతం భక్తి ప్రధానమైనదని తెలుసుకున్నాను. నేను దాన్ని గుజరాతీ భాషలో తన్మయుడనై చదివాను. మూడు వారాల పాటు నేను ఉపవాసదీక్ష వహించిన సమయంలో పండిత మదన మోహనమాలవ్యాగారు మూలంలోని కొన్ని ఘట్టాలు చదివి వినిపించారు. మాలవ్యా వంటి మహాభక్తుని నోట భాగవతం వినే అదృష్టం నాకు కలిగింది.

రాజకోటలో వున్నప్పుడు సర్వమత సంప్రదాయాల యెడ సమత్వభావం సునాయాసంగా ఏర్పడింది. హిందూమతమందలి అన్ని సంప్రదాయాల యెడ నాకు ఆదరభావం కలిగింది. మా తల్లిదండ్రులు అక్కడ రామాలయానికి శివాలయానికి వెళుతూ వుండేవారు. మమ్మల్ని కూడా తమతో పాటు అక్కడికి తీసుకుని వెళుతూ వుండేవారు. అప్పుడప్పుడు మమ్మల్ని పంపుతూ వుండేవారు. జైన ధర్మాచార్యులు తరచుగా మా తండ్రిగారి దగ్గరకు వస్తూ వుండేవారు. మేము జైనులం కాము. అయినా వారు మా యింట్లో భోజనం చేస్తూ వుండేవారు. వారు మా తండ్రిగారితో ధర్మాన్ని గురించి, తదితర విషయాల్ని గురించి చర్చిస్తూ వుండేవారు. ఇంతేగాక మా తండ్రికి మహమ్మదీయులు, పారసీకులు చాలామంది మిత్రులు వుండేవారు. వారు తమ తమ మతాల్ని గురించి చెబుతూ వుండేవారు. మా తండ్రి వారి మాటలు శ్రద్ధతో వింటూ వుండేవారు. మా తండ్రిగారికి 'నర్సు'గా వున్నందువల్ల వాళ్ళ మాటలు వినే అవకాశం నాకు లభిస్తూ వుండేది. ఈ విధంగా వివిధ మతాలను గురించిన విషయాలు వింటూ వుండటం వలన వాటన్నిటి యెడ సమత్వ భావం నాకు కలిగింది. అందుకు ఆ చర్చలు దోహదం చేశాయి.

ఇదే సమయంలో మా తండ్రిగారి దగ్గర గల గ్రంథ సముదాయంలో మనుస్మృతి అను గ్రంథం కనబడింది. అందు లిఖించబడిన విషయాలు నాకు శ్రద్ధ కలిగించలేదు. కొద్ది నాస్తికత్వం కలిగించాయి. మా రెండో పినతండ్రి కుమారుని తెలివితేటల మీద నాకు విశ్వాసం కలిగింది. నా సందేహాల్ని అతనికి తెలియజేశాను. అతడు నా సందేహ నివృత్తి చేయలేకపోయాడు. "పెద్దవాడైన తరువాత సందేహ నివృత్తి నీవే చేసుకోగలుగుతావు. చిన్నపిల్లలు ఇటువంటి ప్రశ్నలు వేయకూడదు" అని అతడు అన్నాడు. మనస్సుకు శాంతి లభించలేదు. మనుస్మృతి అందలి ఖాద్యాఖాద్య ప్రకరణం, తదితర ప్రకరణాలలో ప్రచలిత విధానాలకు విరుద్ధమైన కొన్ని విషయాలు రాసివున్నాయి. ఈ విషయమై కలిగిన సందేహానికి సమాధానం కూడా అదే పద్ధతిలో లభించింది. పెద్దవాడైన తరువాత చదివి తెలుసుకుంటానని మనస్సుకు నచ్చచెప్పుకున్నాను.

మనుస్మృతి చదివిన ఆ సమయంలో నాకు అహింసా బోధ కలుగలేదు. మనుస్మృతిలో మాంసాహారానికి సమర్థన లభించింది. పాములు, నల్లులు మొదలగు వాటిని చంపడం నీతిబాహ్యం కాదని తోచింది. ఆ రోజుల్లో ధర్మమని భావించి నల్లుల్ని నేను చంపాను. ఆ విషయం యిప్పటికీ నాకు జ్ఞాపకం వున్నది.

ఒక్క విషయం మాత్రం గాఢంగా నా హృదయంలో నాటుకున్నది. ఈ ప్రపంచం నీతి మీద నిలబడి వున్నది. నీతి అనేది సత్యంతో కూడి వుంది. కనుక సత్యాన్వేషణ జరిపి తీరాలి అనే భావం నాలో గట్టిపడింది. రోజురోజుకి నా దృష్టిలో సత్యం యొక్క మహత్తు పెరిగిపోసాగింది. సత్యాన్ని గురించిన వ్యాఖ్య నా దృష్టిలో విస్తరించింది. ఇప్పటికీ విస్తరిస్తూ వుంది.

నీతికి సంబంధించిన ఒక ఛప్పయ్ చందం నా హృదయంలో చోటు చేసుకున్నది. ఆ పద్యంలో చెప్పబడిన 'అపకారానికి ప్రతీకారం అపకారం కాదు, ఉపకారం సుమా!' అను సూత్రం నా జీవితానికి మూలమైంది. ఆ సూత్రం నా మనసుపై వ్యాజ్యం చేసింది. అపకారి మేలు కోరడం, మేలు చేయడం అంటే అనురాగం పెరిగింది.

(బారిస్టరు చదువు కోసం) ఆంగ్లదేశంలో వున్న రెండవ ఏడు చివరి భాగంలో ఇద్దరు దివ్యజ్ఞాన సామాజికులతో నాకు పరిచయం కలిగింది. వారు సోదరులు, అవివాహితులు. భగవద్గీత చదవమని వారు నన్ను ప్రోత్సహించారు. వారు సర్ ఎడ్విన్ ఆర్నాల్డ్‌గారు గీతకు చేసిన ఆంగ్లానువాదం

న్యూటెస్టామెంట్ బాగా ఆకర్షించింది. ముఖ్యంగా అందలి "సెర్మన్ ఆర్ ది మౌంట్" (గిరి - ప్రవచనము) గీతకు యిది సాటి అని అనుకున్నాను. "ఎవరు ఎట్లు చేయుదురో వారు అట్టి ఫలమునునుభవింతురు. కాని అన్యాయంతో అన్యాయాన్ని పారద్రోలలేదు. ఎవరేని నీ కుడిచెంప మీద చెంప దెబ్బ కొడితే నీవు నీ ఎడమ చెంప కూడా వానికేసి త్రిప్పు. ఎవరేని నీ ఉత్తరీయం లాగుకుంటే నీ అంతర్యం కూడా యిచ్చి వేయి" అను వాక్యాలు నన్ను బాగా ఆకర్షించాయి. నాకు ఎంతో ఆనందం కలిగింది. శ్యామల భట్టు రచించిన ఛప్పయ్ ఛందం జ్ఞాపకం వచ్చింది. నా బాల మనస్సు గీత, ఆర్నాల్డ్ రచించిన బుద్ధ చరితం, ఏసుక్రీస్తు ప్రవచనాలు యీ మూడింటినీ ఏకీకృతం చేసింది. త్యాగమే ఉత్తమ మతమని నాకు తోచింది

చదువుతున్నారు. తమతో కలిసి సంస్కృతం గీత చదువుదాము రమ్మని నన్ను ఆహ్వానించారు. నేను సిగ్గుపడ్డాను. దాన్ని అంతవరకు చదవకపోవడం, కనీసం గుజరాతీ అనువాదాన్ని అయినా చదవకపోవడమే అందుకు కారణం.

'కోపం వల్ల అవివేకమావహించును. అవివేకం వల్ల మతి భ్రమ కలుగును. దానివల్ల బుద్ధి నశించును. బుద్ధి నశించినచో సమస్తము హతమగును' అనే ఈ రెండు శ్లోకాలు నా మనస్సు నందు నాటుకున్నాయి. ఇప్పటికీ వాటి ధ్వని నా చెవుల్లో ప్రతిధ్వనిస్తున్నది. భగవద్గీత అమూల్యమైన గ్రంథమను విశ్వాసం రోజు రోజుకు నాలో పెరగసాగింది. తత్వజ్ఞానంలో దానితో సమానమైన గ్రంథం మరొకటి లేదనే నమ్మకం నాకు కలిగింది. నా మనస్సు చెదరినప్పుడు భగవద్గీత నాకు ఎంతో సహాయం చేసింది. ఆంగ్ల గీతానువాదాలన్నింటిని దరిదాపుగా నేను చదివాను. ఆర్నాల్డ్‌గారి ఆంగ్ల గీతానువాదమే ఉత్తమమైనదని నా అభిప్రాయం. అతడు మూలానుయాయి. అది అనువాదంలా వుండదు. ఆ మిత్రులతో కలిసి గీత చదివానే గాని క్షుణ్ణంగా అర్థం చేసుకుని చదివానని చెప్పలేను.

మిత్రుడైన ఆర్నాల్డ్‌గారు "లైట్ ఆఫ్ ఏషియా" (బుద్ధ చరితం) చదవమని చెప్పారు. అంతకుముందు ఆర్నాల్డ్‌గారు ఒక్క గీతనే ఆంగ్లంలోకి అనువదించారని అనుకున్నాను. కాని బుద్ధ చరిత్రను మాత్రం క్రింద పెట్టడానికి మనస్సు అంగీకరించేది కాదు. వారు ఒకనాడు నన్ను బ్లావట్స్కీ గారికీ, అనిబిసెంట్ సతిగారికి పరిచయం చేశాడు. బిసెంట్ గారు అప్పుడు దివ్య జ్ఞాన సమాజంలో చేరారు. అప్పుడు ఆమెను గురించి పత్రికల్లో చమత్కారంగా చర్చలు జరుగుతూ వుండేవి. నేను ప్రతి చర్చను ఆసక్తితో చదువుతూ వున్నాను. వారు నన్ను దివ్యజ్ఞాన సమాజంలో చేరమని ఆహ్వానించారు. "నా మతాన్ని గురించే నాకు సరిగా తెలియదు. అట్టి స్థితిలో ఇతర మతాలలో ఎలా చేరడం? అని చెప్పి వినమ్రంగా ఆమె ఆహ్వానాన్ని నిరాకరించాను. వారు చెప్పిన మీదట నేను "కీ టు థియాసఫీ" అను మదాం బ్లావట్ స్కీ రచించిన గ్రంథాన్ని చదివినట్లు గుర్తు. ఆ గ్రంథం చదివిన తరువాత హిందూ మత గ్రంథాలు చదవాలనే కోరిక నాకు కలిగింది. మూఢ నమ్మకాలమయం హిందూ మతం అని క్రైస్తవ మత బోధకులు చేసే ప్రచారం తప్పు అను నమ్మకం కూడా నాకు కలిగింది.

ఆ రోజుల్లోనే మాంచెస్టరు నుండి వచ్చిన ఒక మంచి క్రైస్తవుడు శాఖాహారశాలలో నన్ను కలిసి క్రైస్తవమత ప్రాశస్త్యాన్ని గురించి వివరించాడు. ఆయన నాకు ఒక బైబిలు గ్రంథం ఇచ్చాడు. దాన్ని చదవడం ప్రారంభించాను. కాని ఓల్డ్ టెస్టామెంట్ (పాత నిబంధన) ముందుకు సాగలేదు. సృష్టిని గురించిన అధ్యాయాలు, తరువాతి అధ్యాయాలు చదువుతూ వుంటే నిద్ర వచ్చింది. చదివాను అని అనిపించడం కోసం ఏదో విధంగా మొత్తం చదివాను.

**రాజకోటలో వున్నప్పుడు సర్వమత సంప్రదాయాల యెడ సమత్వభావం సునాయాసంగా ఏర్పడింది. హిందూమతమందలి అన్ని సంప్రదాయాల యెడ నాకు ఆదరభావం కలిగింది. మా తల్లిదండ్రులు అక్కడ రామాలయానికి శివాలయానికి వెళుతూ వుండేవారు. మమ్మల్ని కూడా తమతో పాటు అక్కడికి తీసుకుని వెళుతూ వుండేవారు. అప్పడప్పుడు మమ్మల్ని పంపుతూ వుండేవారు. జైన ధర్మాచార్యులు తరచుగా మా తండ్రిగారి దగ్గరకు వస్తూ వుండేవారు. మేము జైనులం కాము. అయినా వారు మా యింట్లో భోజనం చేస్తూ వుండేవారు. వారు మా తండ్రిగారితో ధర్మాన్ని గురించి, తదితర విషయాల్ని గురించి చర్చిస్తూ వుండేవారు.**

కాని ఏమి రుచించలేదు. నెంబర్స్ అను భాగం వెగటుగా వుంది.

న్యూటెస్టామెంట్ బాగా ఆకర్షించింది. ముఖ్యంగా అందలి "సెర్మన్ ఆర్ ది మౌంట్" (గిరి - ప్రవచనము) గీతకు యిది సాటి అని అనుకున్నాను. "ఎవరు ఎట్లు చేయుదురో వారు అట్టి ఫలమునను భవింతురు. కాని అన్యాయంతో అన్యాయాన్ని పారద్రోలలేదు. ఎవరేని నీ కుడిచెంప మీద చెంప దెబ్బ కొడితే నీవు నీ ఎడమ చెంప కూడా వానికేసి త్రిప్పు. ఎవరేని నీ ఉత్తరీయం లాగుకుంటే నీ ఆంతర్యం కూడా యిచ్చి వేయి" అను వాక్యాలు నన్ను బాగా ఆకర్షించాయి. నాకు ఎంతో ఆనందం కలిగింది. శ్యామల భట్టు రచించిన ఛప్పయ్ ఛందం జ్ఞాపకం వచ్చింది. నా బాల మనస్సు గీత, అర్నాల్డ్ రచించిన బుద్ధ చరితం, ఏసుక్రీస్తు ప్రవచనాలు యీ మూడింటినీ ఏకీకృతం చేసింది. త్యాగమే ఉత్తమ మతమని నాకు తోచింది. ఈ గ్రంథ పఠనం మెల్లగా ఇతర మతాచార్యుల జీవితాలు చదువుటకు నన్ను ప్రోత్సహించింది. కార్లయిల్ రాసిన హీరోస్ అండ్ హీరో వర్షిప్ అనే గ్రంథం చదవమని ఒక మిత్రుడు సలహా యిచ్చాడు. అందులో మహమ్మద్ జీవితం చదివి అతడి మహత్యాన్ని, వీరత్వాన్ని, తపశ్చర్యను తెలుసుకున్నాను.

(దక్షిణాఫ్రికాలో ప్లేగు వ్యాధి బారిన పడిన వారికి సేవచేస్తున్న కాలంలో ఒకసారి) క్రిటిక్ అనే పత్రిక సంపాదకుడు పోలక్ తానుగా వచ్చి పరిచయం చేసుకున్నాడు. నాతో మాట్లాడి విషయాలన్నీ గ్రహించాడు. నన్ను సాగనంపేందుకు స్టేషనుకు వచ్చాడు. ఒక పుస్తకం నాకిచ్చి "ఈ పుస్తకం చదవదగింది. చదవండి. మీకు నచ్చుతుంది" అని అన్నాడు. పుస్తకం పేరు "అంటు దిస్ లాస్ట్" రస్కిన్ రాసిన పుస్తకం. ఆ పుస్తకం చదవడం ప్రారంభించాను. చివరి వరకు దాన్ని వదలలేకపోయాను. నన్ను ఆ పుస్తకం కట్టివేసింది. జోహన్స్‌బర్గ్ నుండి నేటాలుకు 24 గంటల ప్రయాణం. సాయంత్రం రైలు డర్బను చేరుకుంది. స్థావరం చేరిన తరువాత ఆ రాత్రంతా నిద్ర పట్టలేదు. పుస్తకంలో చదివిన విషయాల్ని ఆచరణలో పెట్టాలనే నిర్ణయానికి వచ్చాను.

ఇంతకు ముందు రస్కిన్ పుస్తకాలు ఏవీ నేను చదవలేదు. స్కూల్లో చదువుకునే రోజుల్లో పాఠ్యపుస్తకాలు తప్ప యితర పుస్తకాలు నేను అసలు చదవలేదనే చెప్పవచ్చు. కర్మభూమి మీద అడుగు పెట్టిన తరువాత సమయం చిక్కలేదు. అందువల్ల యీనాటి వరకు నాకు గల పుస్తక జ్ఞానం తక్కువేనని చెప్పక తప్పదు. కాని చదివిన కొద్ది పుస్తకాలను ఒంటపట్టించుకున్నానని మాత్రం చెప్పగలను. నా జీవితంలో చదివిన తక్షణం మహత్తరమైన నిర్మాణాత్మకమైన మార్పు తెచ్చిన పుస్తకం యిదేనని మాత్రం చెప్పగలను. తరువాత దాన్ని నేను అనువదించాను. సర్వోదయం అను పేరిట ఆ పుస్తకం అచ్చయింది.

నాలో లోతుగా పాతుకుపోయిన విషయాల ప్రతిబింబం స్పష్టంగా రస్కిన్ రచించిన ఈ గ్రంథ రత్నంలో నాకు కనబడింది. అందువల్ల యీ పుస్తక ప్రభావం నా హృదయం మీద అపరిమితంగా పడింది. ఆ పుస్తకమందలి విషయాల్ని ఆచరణలో పెట్టాలని ప్రేరణ కలిగింది. మనలో నిద్రావస్థలో వున్న మంచి భావాలను, గుణాలను మేల్కొలపగల శక్తి కలవాడే కవి. కవుల ప్రభావం సర్వుల మీద పడదు. సర్వులలో మంచి భావాలు సమాన పరిమాణంలో వుండకపోవడమే అందుకు కారణం. నేను తెలుసుకున్న సర్వోదయ సిద్ధాంతాలు యివి.

1. సర్వుల మంచి యందే తన మంచి యిమిడి వున్నది.

2. వకీలు, క్షురకుడు యిద్దరికి వృత్తికి విలువ ఒకటిగానే వుండాలి. జీవనోపాధి హక్కు అందరికీ సమానమే.

3. నిరాడంబరంగా వుంటూ కష్టపడి పనిచేసే రైతు జీవనమే నిజమైన జీవనం.

మొదటి విషయం నాకు తెలుసు. రెండో విషయం కొంచెం తెలుసుకుంటున్నాను. మూడో విషయాన్ని నేను ఎన్నడూ ఊహించలేదు. మొదటి దానిలో మిగతా రెండు యిమిడి వున్నాయి. ఈ విషయం దీపం వలె వెలుగు ప్రసారం చేసి సర్వోదయాన్ని నాకు బోధ చేసింది. తెల్లవారింది. ఇక ఆచరణకు పూనుకున్నాను.

**(గాంధీజీ ఆత్మకథ 'సత్య శోధన' లోని కొన్ని భాగాలు. ఇవేగాక ఇంకా శాకాహారంపై తను చదివిన పలు పుస్తకాల గురించి కూడా ఆయన విశేషంగా రాశారు)**

★

# అడుగు



ఎప్పటికీ నా గురువు
ఈ ప్రయాణం
ఎక్కడికైనా వెళ్లు
చోటు నుండి చోటుకి
ఆలోచన నుండి ఆలోచనకు
చూపు నుండి చూపుకి
ఆశగానో ఆశయంలానో
ఆవేశంతోనో ఆనందంగానో
ఒక కదలిక కావాలి
మనిషి మనిషిగా మసలే కదలిక
పక్షిలా ఎగరాలి
ఆకాశాన్ని కలగనాలి
చేపలా ఈదాలి
సముద్రాన్ని శాసించాలి
పువ్వులా పరిమళించాలి
మొక్కని కలగనాలి
గాలిలా చైతన్యమవ్వాలి
మనిషికి ఊపిరిలోదే చైతన్యం
ఒక మార్పు రావాలి
చిగురులా నవ్వాలి
చినుకులా కురవాలి
అలలతో ఆడాలి అలగా సాగాలి
చిరునవ్వుల సీతాకోక చిలుక విచ్చుకోవాలి
ఒక మెలకువనివ్వాలి
మనిషి నుండి మనిషికి ప్రసరించే
మానవత్వ వెన్నెల కావాలి
చీకటి మొగ్గ
వేకువ పువ్వులా మారే సహస్యాన్ని కనుగొనాలి
వరి కంకి మువ్వలా మాట్లాడాలి
మెరుపు నవ్వులు మంచులా మురియాలి
ఉరుము పూల ఊహలా విరియాలి
ఆకుపచ్చని నెలవంకలనాహ్వానించాలి
నువ్వో సూర్యోదయం కావాలి
మనిషిలోని సకల కల్మషాలను దహించే
మహోదయం
ప్రయాణం
మనిషిలోని సకల కాలుష్యాలను తొలగించే
మేఘ ప్రవాహం
ప్రయాణం
నా నిరంతర పోరాటం
జయాపజయాలను భుజానేసుకుని పోతున్న కాల
నది
యుద్ధాలకది కలల అంబుధి
అంతం కాదది ఆరంభం
ప్రయాణం నా అస్తిత్వం
అపూర్వ సృజన
అమ్మ నా వేలుపట్టి నేర్పించిన బహుమతి
నేను ప్రేమించే
మనిషి చిరునామా
భూమ్మీద
నా తొలి సంతకం
నా కాళ్ల పెదవుల తొలి ముద్దు సంగీతం

- శిఖా ఆకాష్

# కాపలా దారు

ఇంటికంటే గుడి పదిలమట!
నకు ఇంటికంటే
ఇదంటేనే ఇష్టం
నా జీవితానికి వయసొచ్చే దశలో
నా జీవితాభివృద్ధి దిశలో
అదే నాకు గుడి
అదే నాకు బడి
అదే నాకు ఒడి
అన్నింటికీ పెట్టుబడి!!

ఉదయమైతే చాలు,
నా ఒళ్లూ కాళ్లు ఆ దిశవైపే
కంగారుగా, ఆర్తిగా పరిగెడతాయి
నిద్రలేచింది మొదలు
రాత్రి ఇంటికి చేరే వరకు
అదే నాకు జీవిత సహచరి
తోడు, నీడ
కాలే కడుపుకు నాడ
అన్నీ అదే నాకు!!!

రాత్రి, పగలు నాతోపాటు
కష్టించే నా సహచరులు
కత్తెర్లు, జవగార్లు
సుత్తి, గొట్టం
కుంపటి, పట్టెడి
సాగదీసుకుపోయే మిషను, కమ్మిచ్చు
ఇనుపపెట్టె, అందులో ఎవరో ఇచ్చిన
బంగారు కడ్డీ
మెరుగులు దిద్దుకున్న నగల తొట్టి

సమస్త వస్తువులన్నింటికీ
అదే అనుక్షణం కాపలాదారు!
తలుపు తీస్తే ఆహ్వానం పలుకుతూ
తలుపు మూస్తే వీడ్కోలు చెబుతూ
అది నాకేసి చూస్తున్నట్లుండే చూపు
నాకు తెగ జాలిగొలుపుతుంది
దాన్ని ఒంటరిని చేసి పోతున్నట్లు....
నా గుండె భాగాన్ని వదిలేసి వెళుతున్నట్లు...
ఏదో కలవరం
ఎక్కడో కలుక్కుమంటున్న బాధ
ఎవరూ గుర్తించలేని గాధ!!
సంఘంలో నాకు విలువనిచ్చి
నిలువ నీడనిచ్చి
ప్రాణంలేని 'షాపు'గా అవతరించి
నాతో మమేకమైన నిత్యపు క్రీడ!!!

(నా చిన్నతనం నుండీ నాకు నీడగా నిలిచిన నా 'షాపు'పై ప్రేమతో...)

-చలపాక ప్రకాష్

# క్యాబేజి సూపు



**కావలసిన పదార్థాలు**

క్యాబేజి - అరకిలో
టమాటాలు - 2
ఉల్లిపాయలు - 2
కొబ్బరి చిప్ప - 1
పచ్చిమిర్చి - 4
వేరుశనగపప్పు - 2 టేబుల్ స్పూన్లు
పుల్లటి పెరుగు - 1కప్పు
దాసిన చెక్క - చిన్న ముక్క
కొత్తిమీర - కొంచెం

**తయారుచేసే పద్ధతి**

లేతక్యాబేజి తీసుకుని ఆకుల కింద వలిచి శుభ్రంగా కడిగి వుంచుకోవాలి. ఈ ఆకులను సన్నగా తరగాలి. కొబ్బరికోరు తీసుకుని, పచ్చిమిర్చి, అల్లం, ఉల్లిపాయలు ముక్కలుగా కోసుకుని వుంచుకోవాలి. వేరు శనగ గింజలు మెత్తగా దంచి వుంచుకోవాలి. అలాగే దాసిన చెక్క పొడిచేసుకోవాలి. పెరుగులో ఉప్పు వేసి కలుపుకోవాలి. అందులో క్యాబేజి, కొబ్బరి కోరు, వేరుశనగపిండి, పచ్చిమిర్చి, ఉల్లిపాయ ముక్కలు, అల్లం ముక్కలు దాసిన చెక్కపొడి అన్నీ వేసి బాగా కలబెట్టాలి. దీన్ని ఒక పళ్లెంలోకి మార్చి సమంగా పేర్చి దానిమీద టమాటా ముక్కలను కోసి పైన పేర్చాలి. కొత్తిమీర కూడా చల్లాలి. చెంచాతో తీసుకుని తినడానికి బాగుంటుంది. ఇది వండాల్సి అవసరం లేదు. పచ్చిది తింటే కరకరలాడుతూ బాగుంటుంది.

# బ్రెడ్ టోస్టు

**కావలసిన పదార్థాలు**

బ్రెడ్ - సగం ప్యాకెట్
నెయ్యి లేక వెన్న - అరకప్పు
పంచదార - టేబుల్ స్పూన్

**తయారు చేసే పద్ధతి**

చాకుతో బ్రెడ్డు కోయాలి. బ్రెడ్డుకు రెండువైపులా వెన్న పట్టించాలి. ఎలక్ట్రిక్ టోస్టర్ వుంటే సరి. లేకపోతే పెనంమీద వేయించవచ్చు. పెనానికి నెయ్యిరాసి దానిమీద బ్రెడ్డు ముక్కలను దోరగా వేయించాలి. వేగిన తర్వాత వెన్న పట్టించి, దానిమీద పంచదార చల్లుకుని తినవచ్చు.





# పాల్ క్యాలిఫ్లవర్ సూపు

**కావలసిన పదార్థాలు**

క్యాలిఫ్లవర్ - 1, పాలు - 1కప్పు
వరిపిండి - 1 టేబుల్ స్పూన్, ఉప్పు - చాలినంత

**తయారుచేసే పద్ధతి**

క్యాలిఫ్లవర్ సన్నగా తరిగి నీళ్లలో శుభ్రంగా కడగాలి. కడిగిన ముక్కలని సన్నని సెగమీద ఒక పాత్రలో బాగా ఉడకనివ్వాలి. పాలను విడిగా మరిగించాలి. క్యాలిఫ్లవర్ ఉడుకుతుండగా అందులో వేడిపాలు పొయ్యాలి (కావలసిన పరిమాణంలో నీళ్లు కలపవచ్చు). ముక్కలు అడుగున ఉండగా రసం కప్పుల్లోకి వంచడానికి లేదా అంతా ఒక పలచని గుడ్డలో వడకట్టి ఆ రసాన్ని విడిగా వుంచవచ్చు. ఈ సూపు అన్నంతోనూ తీసుకోవచ్చు. ప్రత్యేకంగానూ పుచ్చుకోవచ్చు. ఉప్పు చివరిలో వేసుకుంటే పాలు విరగకుండా వుంటాయి.

# రైస్ ఆమ్లెట్

**కావలసిన పదార్థాలు**

అన్నం - 1కప్పు
కోడిగుడ్లు - 2
వెన్న - 1 టేబుల్ స్పూన్
ఉప్పు - సరిపడా
కారం - చిటికెడు
పచ్చిమిర్చి - 2

**తయారుచేసే పద్ధతి**

కోడిగుడ్డులో సొనతీసి బాగా గిలక్కొట్టాలి. అందులో అన్నం వేసి బాగా కలపాలి. అందులోనే ఉప్పు, కారం, పచ్చిమిర్చి ముక్కలు వేసి బాగా కలపాలి. కలిపేటప్పుడు అన్నం మెతుకులు చిదపకుండా వుంటేనే మంచిది.

పెనం మీద వెన్న రాసి బాగా కాలనిచ్చి దానిమీద ఈ ముద్దని వేసి గరిటెతోగానీ అట్లకాడతో గానీ పల్చగా ఆమ్లెట్‌లా చేయాలి. కాసేపటిలోనే కాలుతుంది. తర్వాత తిరగేసి మళ్లీ కాస్త వెన్న పట్టించి దోరగా కాలాక తీయాలి. మామూలు ఆమ్లెట్‌తో విసిగిపోయినవారు అలా తయారుచేసుకోవచ్చు.



సినిమా తీయడం ఒక ఎత్తయితే దానిని సరైన పంథాలో ప్రమోట్ చేసి, లాభాలు పండించుకోవడం మరో ఎత్తు. లాభాల మాట ఎలా వున్నా, కనీసం నష్ట శాతాన్నైనా తగ్గించుకోవాలంటే ప్రమోషన్ తప్పదు. సినిమా తీయడానికి ఎంత ఖర్చు అవుతుందో దానిని ప్రమోట్ చేయడానికి అంతకంటే ఎక్కువ ఖర్చు పెట్టాల్సిన పరిస్థితులు కూడా నేడు కనిపిస్తున్నాయి. అందుకే సినిమా నిర్మాణ వ్యయంలో దాదాపు పది శాతమైనా ప్రమోషన్ కోసం నేడు ఖర్చు చేస్తున్నారు.



# సినిమాను గట్టెక్కించే 'ప్రమోషన్లు'

-బసు

ఒకప్పుడు కేవలం వాల్‌పోస్టర్ వేస్తే చాలు, సినిమాకు జనం ఎగబడేవారు. మరికొద్ది కాలానికి ఎడ్లబండ్లు, రిక్షాలు, ఆటోలు ఉపయోగిస్తూ పబ్లిసిటీ చేసేవారు. ఆ తర్వాత రేడియో, టీవీల ద్వారా పబ్లిసిటీ మొదలైంది. మొదట్లో 'శతదినోత్సవం' అంటూ సినిమా నూరు రోజుల ప్రదర్శనానంతరం జరిపేవారు. క్రమేపి ఆడియో ఫంక్షన్లు వచ్చాయి. అవి కాస్తా క్యాసెట్, సీడీ ఫంక్షన్లు, డబుల్ ప్లాటినమ్, ట్రిపుల్ ప్లాటినమ్ ఫంక్షన్లుగా మారాయి. సినిమా విడుదలయిన కొద్దిరోజులకు కొంతమంది నటీనటులు, సాంకేతిక నిపుణులతో జైత్రయాత్రలు మొదలయ్యాయి. ఇలా సినిమా ప్రమోషన్ రాను రాను ప్రేక్షకునికి మరింత చేరువై ఆకట్టుకోడానికి ప్రయత్నిస్తుంది.



ప్రస్తుతం సినిమా ప్రమోషన్ రూపురేఖలు పూర్తిగా మారిపోయాయి. ప్రమోషన్ కోసం కోట్లాది రూపాయలు ఖర్చు చేయడానికి నిర్మాతలు వెనుకాడడంలేదు. ఏకంగా హీరోలు సైతం స్టార్‌డమ్‌ని పక్కన పెట్టి మరింత స్టార్‌డమ్ నెంబర్‌వన్ పొజిషన్లను సాధించడానికి, నిలబెట్టుకోవడానికి ప్రమోషన్ల పేరిట ప్రయత్నిస్తున్నారు. ఆకట్టుకునే ప్రయత్నాలు సాగిస్తున్నారు. ఈ తరహా పబ్లిసిటీలో భారతదేశంలో బాలీవుడ్ మొదటి స్థానంలో వుంది.

ఈనాడు సినిమా విడుదలకు సిద్ధమౌతుందని సంకేతాలు యిచ్చే ఆడియో వేదిక నుండి రిలీజ్ డేట్ వచ్చేవరకు, ఆ తర్వాత కూడా ప్రమోషన్లతో నిర్మాణ సంస్థలు, నటీనటులు, సాంకేతిక నిపుణులు కుస్తీలు పడుతున్నారు. అలా కష్టపడకపోతే సినిమా వ్యయం వచ్చే పరిస్థితులు కనిపించడం లేదు. పైగా నిర్మాణ సంస్థ బయటపడితే మరో పది సినిమాలు వస్తాయన్న ఆశ అందరికీ కలుగుతుంది. ఈ విషయంలో నటీనటులు, సాంకేతిక నిపుణులు అప్పుడప్పుడు నిర్మాణ సంస్థకు సహకరించని సందర్భాలు కూడా లేకపోలేదు. ఇలాంటి వివాదాలతో నైనా సినిమా గట్టెక్కాలని ప్రయత్నించిన నిర్మాతలు కూడా లేకపోలేదు. ఏదేమైనా అంతిమ తీర్పు ప్రేక్షకునిదే నన్న సత్యం ఇండస్ట్రీకి తెలియనిది కాదు.

ఈరోజున చాలా మల్టీ నేషనల్ కంపెనీలు, సంస్థలు కోట్లాది రూపాయలతో సినిమాలను కొని బిజినెస్ చేయడానికి ప్రయత్నిస్తున్నాయి. కొన్ని ప్రముఖ సినీ సంస్థలతో కలసి భాగస్వామ్య వ్యాపారం చేయడానికి ముందుకు వస్తున్నాయి. అందుకే సినిమాలకు భారీస్థాయి ప్రమోషన్లు అవసరమౌతున్నాయి. ఇటీవల రిలయన్స్ బిగ్ పిక్చర్స్ సంస్థ వందకోట్లతో మణిరత్నం 'రావణ్'ని కొనుగోలు చేసినట్లు


'గజనీ'లో అమీర్



'రావణ్' బృందం

'3 ఇడియట్స్'లో



'కైట్స్'లో హృతిక్

వినికిడి. ఇదే సంస్థ గతంలో 'సలీమ్' చిత్రాన్ని కొనుగోలు చేసి తెలుగు పరిశ్రమలో భారీనష్టాలను చవిచూసింది. ప్రస్తుతం ఈ సంస్థ ప్రాంతీయ భాషా చిత్రాలతోపాటు బాలీవుడ్ చిత్రాలను సైతం భారీ మొత్తాలను చెల్లించి కైవశం చేసుకుంటుంది. బాలీవుడ్ బాద్‌షా షారుక్ తాజా చిత్రాన్ని కూడా 125 కోట్లకు కొనుగోలు చేసినట్లు బాలీవుడ్ సమాచారం. ఈ విధమైన సంస్థలు క్రేజీ హీరోల చిత్రాలను మాత్రమే కొనుగోలు చేయడం వల్ల నిర్మాతలు క్రేజీ హీరోల వెంబడి పరుగులు తీస్తున్నారు. ఈ హీరోలు సైతం సంవత్సరంలో ఒకటి రెండు సినిమాలు మాత్రమే చేస్తూ భారీ రెమ్యునరేషన్లు గుంజుతున్నారు.

సినిమా సగం సక్సెస్ ఆడియో ఇస్తుందని భావించే ఇండస్ట్రీ నిర్మాతలు ఆడియో సక్సెస్ కోసం భారీ రెమ్యూనరేషన్లు చెల్లించి క్రేజీ మ్యూజిక్ డైరెక్టర్లను పెడుతున్నారు. సినిమా ప్రమోషన్‌లో భాగంగా ఆడియో విడుదలనే భారీ ఎత్తున జరుపుతున్నారు. దీనికోసం మీడియా భాగస్వాములను సైతం జాయిన్ చేసుకుంటున్నారు. అగ్రహీరోలు, క్రేజీ కాంబినేషన్‌లతో సినిమా ఆడియోకి కూడా పెద్దఎత్తున కొనుగోలు ఆఫర్లు వస్తున్నాయి. ఆడియో రంగంలో కూడా పోటీతత్వం పెరిగిపోయి నూతన కంపెనీలు, ప్రముఖ కంపెనీలు భారీ ఆఫర్లతో రంగంలోకి దిగుతున్నాయి. ఆడియో ఫంక్షన్లను ఘనంగా జరిపి సినిమాను సైతం ప్రమోషన్ చేయడంలో నిర్మాతలు శ్రద్ధచూపుతున్నారు.

ఇటీవల విడుదలైన 'మర్యాదరామన్న' ఆడియో ఫంక్షన్‌ని వినూత్నరీతిలో జరిపి 'వేల్‌రికార్డ్' ఆడియో కంపెనీ శ్రోతలను ఆకట్టుకోవడమే కాక సినిమాపై ఆసక్తిని రేకెత్తించింది. వరుస సక్సెస్‌ల మీద వున్న క్రేజీ దర్శకుడు రాజమౌళి, సునీల్ కాంబినేషన్లో వస్తున్న ఈ చిత్రానికి కీరవాణి బాణీలు అందించడమే కాకుండా ఆడియో హక్కులను సైతం దక్కించుకున్నారు. ఈ ఆడియో విడుదల వేదిక ప్రేక్షకుల్లో సినిమాపట్ల అంచనాను పెంచే విధంగా వుందని పలువురి మాట. ప్రముఖ కంపెనీ సోనిమ్యూజిక్ ద్వారా విడుదలైన 'కొమరం పులి' ఆడియో విడుదల అత్యంత భారీగా జరిగింది. ఈ ఈవెంట్‌ని ఓ ప్రముఖ న్యూస్ ఛానల్ పార్టనర్‌గా వ్యవహరించి ఓ ప్రముఖ సినిమా ప్రతికతో కలిసి నిర్వహించింది. అంతేకాక వేదికపై సినీ ప్రముఖులతో పాటు సిఎం సైతం ఆసక్తిగా ప్రసంగించడం ప్రేక్షకుల్లో సినిమా పట్ల మరింత క్రేజ్‌ని పెంచింది. ఈ సినిమాకు ఆస్కార్ విజేత ఎ.ఆర్.రెహమాన్ సంగీతం అందించడంతో ఆడియో హక్కులు, సేల్స్ రెండు కోట్లపై మాటేనని పరిశ్రమలో వినబడుతుంది. ఇలాంటి క్రేజీ కాంబినేషన్‌ల ఆడియో ఫంక్షన్ సినిమా ప్రమోషన్‌కి ఎంతో ఉపయోగపడుతుంది.

ప్రస్తుత పరిస్థితుల్లో సినిమా విడుదలయిన మొదటి రెండు వారాల్లో రాబట్టిందే రాబడి అన్నట్లు వుంది. ఆపై సినిమాలో దమ్ముంటే మెల్లగా స్టడీగా వస్తుంది. కాబట్టే సినిమా మార్కెట్ రేంజ్‌ని బట్టి సినిమా ప్రమోషన్ల కోసం విదేశాల్లో కూడా హల్‌చల్ చేస్తున్నారు. బాలీవుడ్‌లో 10 నుండి 30 కోట్ల వరకు ప్రమోషన్ల కోసం ఖర్చు చేయడం విశేషం! అందుకే బాలీవుడ్ సినిమాలు సైతం అదే రేంజ్‌లో వందల కోట్లు తొలినాళ్ళలోనే రాబడుతున్నాయి. ప్రమోషన్‌లో భారీస్థాయిలో హల్‌చల్ చేసిన రావణ్, కైట్స్ చిత్రాల యూనిట్‌లు కలెక్షన్లను రాబట్టడంతో చతికిల పడ్డాయి. ఆఖరికి అమితాబ్ ట్విట్టర్ వ్యాఖ్యలు సైతం రావణ్‌కి నష్టం తెచ్చాయన్న వాదన వినిపించింది.

'కొమరం పులి' ఆడియో విడుదల సందర్భంగా పవన్, రెహ్మాన్

సినిమాను ప్రమోట్ చేయడంలో ఇటీవల బాలీవుడ్ నెంబర్‌వన్ అమీర్‌ఖాన్ నెంబర్‌వన్‌గా నిలిచారు. 'గజనీ' సినిమాను తానే స్వయంగా ప్రమోట్ చేస్తూ బార్బర్ అవతారం ఎత్తడం గజినీ హెయిర్ స్టయిల్‌ని ప్రేక్షకులకు ప్రసాదించాడు. త్రీ ఇడియట్స్ సినిమా ప్రమోషన్ కోసం మారువేషాలు ధరించి అబ్బుర పరచడమే కాకుండా, మ్యారేజ్ ఫంక్షన్లకు కూడా అటెండయ్యాడు. ఈ తరహా ప్రమోషన్‌లను చాలా మందికి అనుసరించాలని వున్నా ధైర్యం చేయలేక పోతున్నారు. 'వేదం' సినిమాకోసం అల్లు అర్జున్ కేబుల్ రాజు పాత్రను నిజంగా హైదరాబాద్‌లో కొన్ని కాలనీలలో ప్రదర్శించినా అది అంతగా క్లిక్‌కాలేదు.

నేడు సినిమా ప్రమోషన్‌లో భాగంగా నటీనటుల ట్విట్టర్లు కూడా బాగా పనిచేస్తున్నాయి. అందుకే షూటింగ్ విశేషాలను, పర్సనల్ విషయాలను ట్విట్టర్లలో పొందుపరిచి పలువురిని ఆకర్శించడంలో నటీనటులు ఆసక్తి కనబరుస్తున్నారు. సినిమా వ్యాపారమే కాదు వినోదం కూడా. అలాంటి వినోదాన్ని సరైన పంథాలో పంచగలిగిన సినిమాకు ప్రమోషన్ అంతగా లేకపోయినా రికార్డు కలెక్షన్లను రాబట్టగలదు. సినిమాలో దమ్ము లేకపోయినా ప్రమోషన్ ఫిఫ్టీ పర్సెంట్ నష్టాలను తప్పించగలదు. ఈ కోవలోనే క్రేజీ భారీ చిత్రాలు రావణ్, కైట్స్ తప్పించుకోగలిగాయి. ప్రమోషన్‌కి సహకరించని నటీనటులు, సాంకేతిక నిపుణుల వల్ల, ప్రమోషన్‌ని సరిగా చేయని సినీ నిర్మాణ సంస్థల వలన సాధించతగ్గ కలెక్షన్లు సాధించలేరన్నది ఒప్పుకోవాల్సిన సత్యం. అందుకే 80 యేళ్ళు పైబడిన దర్శకుడు కె.విశ్వనాథ్ సైతం 'శుభప్రదం' కోసం మీడియా ముందుకు రావాల్సి వచ్చింది. ప్రమోషన్లు కలెక్షన్లలో 'స్పీడ్ మోషన్' కలిగిస్తున్నాయనేది వాస్తవం.

★

క్రైమ్ కథ

# పిస్టోలు

"సార్ నాపేరు రాజేంద్ర. జాడ్సుగూడ ట్రయిన్‌లో నా సెల్‌ఫోన్ పోయింది.దానికోసం వెతుకుతుంటే ఒకప్యాకెట్ దొరికింది.ముందు అందులో ఏముందోనని భయపడ్డాను. నేను దిగాల్సిన స్టేషన్‌లో దిగేసరికి నా కంపార్టుమెంటులో ఎవరూ లేరు. ఒక్కడ్నే దిగాను. ఇంతలో ఇద్దరు ఆగంతకులు కంపార్టుమెంటు నెంబర్‌చూసి మరీ వెతుకుతున్నారు. వాళ్లేదో పోగొట్టుకున్నారని గ్రహించాను.వారు ఖాళీఅయిన కంపార్టుమెంటులో వెతికి నిరాశగా దిగారు. నేను రైల్వేస్టేషన్‌లో టీతాగుతూ వారినే గమనించాను. వారు నాపక్కనే నిలబడి టీ తాగుతూ మాట్లాడుకున్నారు. ఆబద్మాష్ మద్యం మత్తులో ఖరీదైన వెపన్ పారేసుకున్నాడు. రెండు లక్షలుంటుంది. ఎవరో తీసుకు పోయారని చెప్పుకున్నారు.

నాబ్యాగ్‌లో ఉన్న ప్యాకెట్‌లో పిస్టోలుందని తెలుసుకుని భయ పడినా ఎవరికైనా అమ్ముకోవచ్చు అని అనుకున్నాను.వారివద్ద నాతెలివిని ప్రదర్శించాను. వారితో మాటలు కలిపాను.వారు ఇబ్బందిగా చూసినా నానుంచి క్లూ ఆశిస్తున్నారు. ఎవరో ఇద్దరు కుర్రాళ్లకు ఏదో దొరికింది వారు దాని గురించి వాకబుచేసారు. కంపార్టుమెంటులో ఎవరు ఆప్యాక్ మాది కాదన్నారు. వారిద్దరు ముందు స్టేషన్‌లో దిగేశారు. ఎందుకైనా మంచిదని వారి విజిటింగ్ కార్డు తీసుకున్నాను. వారు ముంబై వాసులు. వారినంబర్‌కు రింగ్‌చేసి ఈ చిరునామాకు వెళ్లండి అని నా విజిటింగ్‌కార్డు ఇచ్చాను.వారు వెంటనే కార్డులో ఉన్న నాసెల్‌కు రింగ్‌చేసారు. స్విచ్ఆఫ్‌లో ఉంది. వారిలో ఒకడు నువ్వెవరవు అని అడిగాడు. నేనో జర్నలిస్టుని అనిచెప్పాను. మరిమాట్లాడకుండా వెళ్లిపోయారు.

అక్కడ మూడు రోజులున్నాక తిరిగి ముంబై చేరుకున్నాను" చెప్పి భారంగా ఊపిరి పీల్చాడు.

వింటున్న జడ్జి "ఎందుకలా గాభరాగా చెబుతున్నావు. నిదానంగా చెప్పు! ఏది దాచకుండా సాగుతున్నావు.కదా!"

"సార్ ముంబై చేరుకున్నాక ప్యాక్ విప్పి పిస్టోలు చూసుకున్నాను. దాన్ని నాదుస్తులున్న బీరువాలో దాచుకున్నాను.నాకెవరు లేరుకనుక దానికోసం ప్రత్యేక శ్రద్ధతీసుకోలేదు."

అర్ధరాత్రివేళ తలుపు తడుతుంటే నాకు తెలివొచ్చింది.నాకు ఇలా రాత్రివేళ తలుపుతట్టే మిత్రులు బంధువులు లేరే.ఎవరా అని ఆలోచించేసరికి పిస్టోలుకోసం వెతికిన ఇద్దరు గుర్తుకువచ్చారు.నేరకపోయి నా విజిటింగ్ కార్డు ఇచ్చాను.వాళ్లే వచ్చారు.తప్పించుకునే మార్గమేలేదు. వీరికి ఎలాగైనా అమ్ముకోవాలి. చలికాలం కనుక మంకీ క్యాప్ పెట్టుకున్నందున వారు నన్ను గుర్తుపట్టలేరు. చత్వారం కళ్లద్దాలు పెట్టుకుని తలుపు తెరిచాను.నావిజిటింగ్‌కార్డుపుచ్చుకున్నవారే.

నావైపు గుర్రుగాచూసి "ఎక్కడ నీకు దొరికిన పిస్టోలు?"అని అడుగుతూనే లోపలకి నన్ను నెట్టుకుంటూ వచ్చేసారు.

"నాకు దొరకలేదు.నాతమ్ముడికి దొరికింది.వాడు దాన్ని ఇంట్లో పెట్టుకోవడం అంత మంచిదికాదని ఒక లక్షకు అమ్మేసాడు" అని వారి ముఖాలు చూడకుండా నేలచూపులతో చెప్పాను.

"ఏయ్ పాగల్‌గాని ఉందా?అని పదునైన కత్తి నామెడకు రాపాడించి నిన్ను, నీతమ్ముడిని ఖతమ్ చేస్తాం. ఆ పిస్టోలు ఖరీదైంది. చవకగా అమ్మేస్తారు బే, తక్షణం తెచ్చి ఇవ్వండి అని అరిచాడొకడు.

24గంటలు గడువు అడిగాను. మరి డబ్బు పుచ్చుకుని నాతమ్ముడు అప్పులు తీర్చేసాడు ఎలా? అన్నాను.నేనిస్తాను అని ఇద్దరిలో నిదానంగా నన్ను చూస్తున్నవ్యక్తి ఒక లక్ష తీసి ఇచ్చాడు. నాకు కావల్సిందే అది. లక్షకైనా దొరికిన ఆయుధం అమ్ముడయ్యింది. తేలిగ్గా ఆగంతకులు నాబుట్టలో పడ్డారనుకున్నాను. రేపు రాత్రి పదింటికి వచ్చేయండి. మీకు వెపన్ రెడీ చేస్తాను అని చెప్పాను.వారు నానా హెచ్చరికలు చేసారు.గడువులో ఇవ్వకపోతే ఖతమ్ చేస్తామన్నారు.వారు కిరాయికి చంపే రకాలనిపించింది. ఒకడి పేరు శ్యామ్ మరొకడి పేరు అజీజ్ అని తెలుసుకున్నాను.

ఇంతకీ వారి కథ ఏమిటో వారి మాటల్లో తెలిసింది.

శ్యామ్ అనేవాడు గూండా. పైగా ఆయుధాలు అమ్ముకునేవాడు. అజీజ్ కిరాయి హంతకుడు. కొత్త వెపన్ కొనడానికి శ్యామ్ వెంట పడ్డాడు. వేరే వ్యక్తి ఆలీఘర్ నుంచి తెస్తూ పోగొట్టుకున్నాడు .అది నాకు దొరికింది. తెలివిగా లక్షకు వారికే అమ్మాను. చాలా తెలివైనవాడిననుకున్నాను.

మరుసటిరోజు రానే వచ్చారు.ఆరోజు రాత్రి ఎందుకో చలి పులిలా విజృంభించింది.వారిద్దరు తలుపు తట్టారు.వణుకుతూనే తలుపు తీసాను. పిస్టోలు తెచ్చావుబే అని శ్యామ్ లోపలకి విసురుగా వచ్చాడు. నన్ను వారు గుర్తుపట్టకుండా ఉండేందుకు మంకీ క్యాప్‌తోబాటు ముక్కుమీద బుగ్గల మీద ప్లాస్టర్ అంటించుకున్నాను.

వారు నన్ను పట్టించుకోలేదు.పిస్టోలుకోసం నావైపు చూస్తున్నారు. బీరువా తెరిచి తీసి ఇచ్చాను. శ్యామ్ తన గ్లవుస్ చేతితో అందుకుని అజీజ్ డొక్కలో ఆపిస్టోలుతో పొడిచి రెండుసార్లుపేల్చాడు. అంతే అజీజ్ గిలగిల మని కొట్టుకున్నాడు.కిందపడిన అజీజ్‌పై పిస్టోలు విసిరికొట్టి శ్యామ్ డోర్ తెరుచుకుని పారిపోయాడు. నాకు గుండె ఆగినంతపనయ్యింది. నేనుండేది అపార్టుమెంట్‌లో. పిస్టోలు శబ్దానికి అంతా నా పోర్షన్‌వైపు రావడానికి కొన్నిక్షణాలే ఉంది. అజీజ్ రారమ్మని సైగచేసాడు. భయంగా వెళ్లాను. శ్యామ్ అడ్రసు చెప్పాడు. నాకు వెపన్ అమ్ముతానని పిలిచి నమ్మించి నాశత్రువువద్ద డబ్బు తీసుకుని నన్ను తేలిగ్గా వదిలించుకున్నాడు "అనిచెప్పి చనిపోయాడు. "ఇది సార్ జరిగింది. నన్ను పోలీసులు అరెస్టుచేసి నేనే హంతకుడునని ఒప్పుకోమన్నారు.అజీజ్‌ను ఎందుకు చంపానో చెప్పమన్నారు.శ్యామ్‌ను ఎక్కడో దొరికితే తెచ్చి ఇంటరాగేట్ చేసి అతడిని రెండో నిందితుడుగా వేసారు. నన్నే హంతకుడిని చేసారు. కేవలం దొరికిన పిస్టోలు అమ్ముకోవడం నేను చేసిన తప్పే" ఏడ్చి చెప్పాడు.

పోలీసుల వాదన మరోలా ఉంది. దొరికిన పిస్టోలు పోలీసులకు ఇచ్చి ఉంటే రాజేంద్ర ఇంటిలో అజీజ్ చంపబడేవాడుకాదు. మారణాయుధం అమ్మడం తప్పు. ఇతడు హంతకుడుకి చేతికి ఆయుధం ఇచ్చాడు. ఇదేమీ ఊహించని అజీజ్ తేలిగ్గా హతుడయ్యాడు. కనుక చంపేవాడికంటే చంపడానికి పూర్తి సాయం అందించిన ఈ రాజేంద్ర ప్రథమ నిందితుడు అని పోలీసులు పేర్కొన్నారు. పోలీసులు వాదన విని తల పంకించాడు జడ్జి.

**- యర్నాగుల సుధాకరరావు**

# చాక్లెట్ పార్క్

'నాకు చాక్లెట్ అంటే ఇష్టం లేదు' అని ఎవరినైనా చెప్పమనండి చూద్దాం (షుగర్ పేషెంట్లు తప్ప. వీళ్లు కూడా లోలోపల తినాలని వున్నా...పైకి మాత్రం అయిష్టంగా వద్దులే అంటారు)! పిన్నలు, పెద్దలు అన్న బేధం లేకుండా అందరినీ ఆకట్టుకునే శక్తి చాక్లెట్‌కి వుంది. అలాంటి చాక్లెట్‌తో ఏకంగా పార్క్‌నే ఏర్పాటు చేశారనుకోండి. ఏం చేస్తాం? ఎగబడి చూసేయమూ. కాకపోతే ఈ ఐడియా చైనా వాళ్లకు వచ్చిందిలెండి. అందుకని మనం ఆ విశేషాలను తెల్సుకుని ఇక్కడ కనిపించిన రెండు బొమ్మలు చూసుకుని తృప్తి పడదాం. ఓకేనా! చైనాలో నెస్ట్ ఒలింపిక్ స్టేడియం పక్కనే ఈ చాక్లెట్ పార్కును ఏర్పాటు చేశారు. 215,000 చదరపు అడుగుల స్థలంలో ఏర్పాటు చేసిన ఈ పార్క్‌ను ఏర్పాటు చేయడానికి 80,000 కిలోల బెల్జియం చాక్లెట్‌ను ఉపయోగించారు. ఇందులో చాక్లెట్‌తో చేసిన చైనా వాల్, ఫర్‌బిడెన్ సిటీ, టెర్రకోట సైనికులు వున్నారు. ఒకటి అరా కాదండోయ్! 400 టెర్రకోట యోధుల బొమ్మలున్నాయి. ఒక్కోటి 35 సెంటీమీటర్ల పొడవుంటుంది. ఇవన్నీ జీవం వుట్టిపడుతుంటాయి. పిల్లలకు చాక్లెట్ ఎలా తయారుచేసుకోవాలో కూడా ఇక్కడ వివరించారు. ఈ చాక్లెట్ పార్క్‌ను ఏప్రిల్ మాసంతో మూసేశారు. మళ్లీ వచ్చే సంవత్సరం జనవరిలో మరిన్ని చాక్లెట్ బొమ్మలతో ప్రారంభిస్తారు.





# కరిమీన సంవత్సరం

చిక్కటి చేపల పులుసంటే ఎవరికి మాత్రం నోరూరదు చెప్పండి! వడ్డించాలేగానీ లొట్టలేసుకుంటూ లాగించరూ! కేరళలో కరిమీనంకు డిమాండ్ కూసింత ఎక్కువే. ఆ రాష్ట్రం వెళ్లిన వారెవరైనా సరే కరిమీనం రుచి చూడకుండా రారట. అక్కడి రెస్టారెంట్లలో దీనిదే పైచేయి. రుచి, అందంలోనే కాదు! ధరకూడా అదిరిపోద్దనుకోండి. పేదవాళ్లకు మాత్రం ఇది అందుబాటులో వుండదు. అండాకారంలో వుండే ఈ చేప ఒంటిమీద ముత్యాలు పొదిగినట్టుంటాయి. అసలు విశేషమేంటంటే... కేరళ ప్రభుత్వం కరిమీనంను ఈ ఏటి చేపగా ప్రకటించింది. అంటే మనం రాష్ట్ర పక్షి, జంతువులను ఎలాగైతే ప్రకటించికున్నామో అలా అన్నమాట. మరో విశేషమేంటంటే... ఇలా ఇప్పటికి పది రాష్ట్రాలకుపైగా తమ రాష్ట్రీయ చేపలను ప్రకటించాయి.

## తెలుసా!

# టాల్‌స్టాయ్ కథలోలా...

పిల్లలకు ఆటలకు విడదీయరాని బంధముంది. కాకపోతే కొందరు పిడుగులు కాస్త ఎక్కువగానే ఆడుకుంటుంటారు. ఇదివరకంటే వీధిలో వున్న పిల్లలంతా కలిసి గంటల తరబడి ఆడేవాళ్లు. ఇప్పుడో! కంప్యూటర్లు, క్లాసులు ఎక్కువైపోయాయి. ఆటలు కూడా కంప్యూటర్‌లోనే ఆడేస్తున్నారు. కంప్యూటర్ గేమ్స్ ఎక్కువైపోయాయి. కదలకుండా అలా కూర్చుండిపోవడంతో పిల్లలకు ఊబకాయం వచ్చేస్తోందని గోలపెట్టేవాళ్లూ లేకపోలేదు. ముందు నార్వేలో జరిగిన ఆసక్తి కరమైన సంఘటన గురించి చూద్దాం. పన్నెండేళ్ల హన్స్ జోర్గెన్ తన చెల్లెలితో కలిసి ఇంటి పక్కగా వున్న తుప్పల్లో నడుచుకుంటూ వెళ్తున్నాడు. ఇంతలో ఎక్కడి నుంచి వచ్చిందోగానీ ఓ దుప్పి వచ్చింది. అది మాంచి కోపంమీద వున్నట్టుంది. పాప మీద దాడికి సిద్ధమైంది. ఈలోగా మన బుల్లి హీరో హన్స్‌కు ఓ ఐడియా వచ్చింది. తను ఆడుకునే కంప్యూటర్ గేమ్‌లోలాగా చెల్లెల్ని కాపాడుకోవాలనుకున్నాడు. దుప్పి దృష్టిని చెల్లెలి మీదనుంచి

హాన్స్



తప్పించాలనుకున్నాడు.

వెంటనే గజిబిజిగా అటూ ఇటూ పరిగెట్టాడు. దాంతో దుప్పి చెల్లెల్ని వదిలేసి హన్స్ వైపు పరిగెట్టింది. అంతే చాలా దూరం పరిగెట్టాక మరో ఐడియా వేశాడు బుడతడు. అలా ఊపిరిబిగబట్టి కిందపడిపోయాడు. చనిపోయినట్టు నటించాడు. దుప్పి హన్స్ దగ్గరకొచ్చి వాసన చూసి వెళ్లిపోయింది. తర్వాత మెల్లగా అన్నాచెల్లెళ్లిద్దరూ సంతోషంగా ఇంటికెళ్లిపోయారు. ఇదంతా చదువుతుంటే టాల్‌స్టాయ్ కథ ఒకటి గుర్తొస్తోందికదూ. అదేనండీ ఇద్దరు స్నేహితులు అడవికెళతారు. అక్కడొక ఎలుగు వీరి వెంట పడుతుంది. ఒకడు వెంటనే చెట్టెక్కేస్తాడు. మరొకడికి అంత సమయం లేక అక్కడే చనిపోయినట్టు కింద పడుకుంటాడు. అది వాసన చూసి వెళ్లిపోతుంది. గుర్తొచ్చిందా! ఇంత కథ చెప్తేగానీ గుర్తురాలేదు. ఏం చేద్దాం. ఏదైతేనేం పిల్లవాడు తన చెల్లెల్ని కాపాడి ఇంటికి తీసుకెళ్లాడు. సంతోషం. అది కథలోలా అయితేనేం! కంప్యూటర్ గేమ్‌లోలా అయితేనేం!! ★



చూద్దామా

# పరవశింపచేసే మానస సరోవరం

హిమాలయాల అద్భుత సౌందర్యాన్ని వర్ణించడానికి మాటలు చాలవనే చెప్పాలి. ప్రకృతి తన సౌందర్య విశ్వరూపాన్ని ఇక్కడ ప్రదర్శిస్తూ వుంటుంది. ఇవి ఎన్నో పుణ్యక్షేత్రాలకు నిలయాలు. అన్నిట్లోకి భక్తులు అత్యంత పవిత్రంగా పరిగణించేది కైలాస పర్వతం. పరమ పవిత్రమైన మానస సరోవరం ఇక్కడే వుంది. మానస సరోవరాన్ని మానసరోవరం అని కూడా వ్యవహరిస్తూ వుంటారు. ఉత్తర ప్రదేశ్‌లోని ఆల్మోరాకు 240 మైళ్ల దూరంలో, టిబెట్ రాజధాని లాసాకు 800 మైళ్ల దూరంలో లింగాకారంలో ఠీవీగా నిలిచి వుంది కైలాస శిఖరం. మాంధాతృ శిఖరం కూడా ఈ ప్రాంతంలోనే వుంది. ఈ రెండు శిఖరాల నీడలోనే నిర్మలమైన చల్లని నీటితో శోభిల్లుతూ ఉంటుంది దివ్య సరస్సుగా పేరుగాంచిన మానస సరోవరం.

ప్రపంచంలోకెల్లా ఎత్తైన పర్వతాలు హిమాలయ పర్వతాలే. ఇవి భారతదేశానికి ఉత్తర ప్రాంతంలో దాదాపు 1600 మైళ్ల దూరం వ్యాపించి మన దేశానికి పెట్టనిగోడల్లాగా భాసిస్తున్నాయి.

**మాటలు చాలవు**

హిమాలయాల అద్భుత సౌందర్యాన్ని వర్ణించడానికి మాటలు చాలవనే చెప్పాలి. ప్రకృతి తన సౌందర్య విశ్వరూపాన్ని ఇక్కడ ప్రదర్శిస్తూ వుంటుంది. ఇవి ఎన్నో పుణ్యక్షేత్రాలకు నిలయాలు. అన్నిట్లోకి భక్తులు అత్యంత పవిత్రంగా పరిగణించేది కైలాస పర్వతం. పరమ పవిత్రమైన మానస సరోవరం ఇక్కడే వుంది. మానస సరోవరాన్ని మానసరోవరం అని కూడా వ్యవహరిస్తూ వుంటారు. ఉత్తర ప్రదేశ్‌లోని ఆల్మోరాకు 240 మైళ్ల దూరంలో, టిబెట్ రాజధాని లాసాకు 800 మైళ్ల దూరంలో లింగాకారంలో ఠీవీగా నిలిచి వుంది కైలాస శిఖరం. మాంధాతృ శిఖరం కూడా ఈ ప్రాంతంలోనే వుంది. ఈ రెండు శిఖరాల నీడలోనే నిర్మలమైన చల్లని నీటితో శోభిల్లుతూ ఉంటుంది దివ్య సరస్సుగా పేరుగాంచిన మానస సరోవరం.

**ఆది దేవుని నివాసం**

కైలాస పర్వతం మీదే ఆదిదేవుడు శంకరుడు పార్వతీ సమేతంగా నివశిస్తూ వుంటాడని పురాణ కథనం. సూర్యోదయ సూర్యాస్తమయ సమయాలలో రవి కిరణ ప్రభావంవల్ల కైలాస శిఖరం బంగారు కొండలా శోభిస్తూ వుంటుంది. అపరాహ్ణ సమయంలో వెండికొండేమో అన్న భ్రమను కలిగిస్తూ వుంటుంది. ఆకాశం నిర్మలంగా వున్నప్పుడు కైలాస శిఖరం ప్రతిబింబాన్ని మానస సరోవరంలో చూడగలగడం ఓ అపూర్వ దివ్యానుభవం.

**పురాతన సరస్సు**

మానస సరోవరాన్ని ట్స్యోమావంగ్ అనీ టోమాఫమ్ అనీ టిబెటియన్లు వ్యవహరిస్తుంటారు. అసలు ప్రపంచంలోనే మొదటగా ఏర్పడిన సరస్సు ఇదేనని భౌగోళిక శాస్త్రజ్ఞులు ఒప్పుకుంటున్నారు. ప్రపంచంలోకెల్లా అతి పురాతనమైన సరస్సు ఇదేననటంలో భేదాభిప్రాయాలు లేవు.

సముద్ర మట్టానికి 15 వేల అడుగుల ఎత్తులో 54 మైళ్ల చతురస్రంలో 300 అడుగుల లోతున గంభీరంగా వుండే మానస సరోవరం హిమాలయ పర్వతాలలో మొత్తమ్మీద 200 చదరపు మైళ్ల వైశాల్యంలో విస్తరించుకుని వుంటుంది. మానస సరోవరంలోని నీరు నీలవర్ణంలో అతి చల్లగా వుంటుంది. ఈ సరోవర్ ప్రాంతంలో సూర్యోదయం తెల్లవారుజామున నాలుగు గంటలకు సంభవిస్తే సాయంకాలం అయిదు గంటలకే సూర్యాస్తమయమైపోతుంది. సరోవరంలో సూర్యోదయ సూర్యాస్తమయ శోభలను చూసి ఆనందించవలసిందే కానీ వర్ణించడం అసాధ్యమేనని చెప్పవచ్చు.

**ప్రకృతి వైచిత్రం**

సరోవర ప్రాంతలో ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు ప్రతి గంటకు వాతావరణం మారిపోతూ వుంటుంది. గ్రీష్మ, వర్ష, శరత్, హేమంత, శిశిర, వసంత రుతు ప్రభావం ఇక్కడ గోచరిస్తూ వుంటుంది. మూడు గంటల తర్వాత వొంటిని గడ్డ కట్టించే ఉత్తర ధృవ శీతల వాయువులు జోరుగా వీస్తూ వుంటాయి. ఇటువంటి ఆసాధారణ ప్రకృతి వైచిత్రం మానస సరోవరం ప్రాంతానికే పరిమితం అని చెప్పవచ్చు.

**మనో సంకల్ప ఫలం**

రామయణం, భారతం ఇంకా అనేక పురాణ గ్రంథాలలో మానస సరోవర ప్రసక్తి వుంది. స్కంధపురాణంలో మానస స్కంధి అనే పేరుగల ప్రత్యేక ప్రకరణం వుంది. స్కంధ పురాణం







ప్రకారం బ్రహ్మ మనోసంకల్పం వల్ల ఉద్భవించిన సరస్సు కాబట్టి దీనికి మానస సరోవరం అని పేరు వచ్చినట్లు తెలుస్తోంది. మాంధాత చక్రవర్తి మానస సరోవరం చుట్టూ యాత్రికుల కోసం అనేక సౌకర్యాలు ఏర్పాటు చేశాడని కూడా అంటారు.

కైలాస శిఖరానికి తూర్పువైపున "గౌరీకుండం" అనే పేరుగల సరస్సు వుంది. గౌరీ కుండంలో స్నానం చేసినట్లయితే సకల పాపాలు హరిస్తాయని భక్తుల నమ్మకం. అయితే సంవత్సరమంతా కూడా గౌరీకుండంలోని నీరు గడ్డకట్టే వుంటుంది. భక్తులు ఆ మంచుగడ్డలనే పగలకొట్టి వచ్చిన నీటినే తలపై పోసుకుని తరిస్తారు.

మానస సరోవర తీరంలో కొంత ప్రాంతం బురదమయంగా వుంటే మరికొంత ప్రాంతం శిలాసదృశ్యంగా వుంటుంది. మరొక చోట చల్లగా వుంటే మరొకచోట వెచ్చగా వుంటుంది. అసలు సరస్సు పరిసరాలలోనే అనేక చిన్న చిన్న మడుగులు కూడా వున్నాయి. మొత్తమ్మీద ప్రకృతి తన వైచిత్రాలన్నింటినీ ఇక్కడే పోగుపోసిందా అన్నట్లు వుంటాయి ఇక్కడి భౌగోళిక వాతావరణ పరిస్థితులు.

**నాలుగు నదుల పుట్టుక**

మానస సరోవర ప్రాంతంలో నాలుగు నదులు ఉద్భవించి ప్రవహిస్తూ వుంటాయి. గంగానది కైలాసం నుండి ఈ సరోవర ప్రాంతంలోనే కిందికి దూకినట్లు కైలాస పురాణం చెబుతోంది. అలా గంగ కిందికి దూకినప్పుడు ఏర్పడిన జలనిధి నుంచే నాలుగు దివ్యమైన నదులు ఉద్భవించాయట. బ్రహ్మపుత్ర, కర్ణాళీ గంగ, సట్లెజ్, సింధునదులు మానస సరోవర ప్రాంతంలో ఉద్భవించి కైలాస మానస సరోవరాలకు ఏడుసార్లు ప్రదక్షిణలు చేసి వాటి వాటి మార్గాలలో ప్రవహిస్తూ వుంటాయి.

కర్ణాళిగంగ ఉద్భవించు స్థలం మయూర ముఖం మాదిరిగా వుండగా, బ్రహ్మపుత్ర అశ్వముఖ రూపంలో ఉన్న స్థలంలో నుండి దూకుతూ వస్తుంది. సింధునది వెలువడే తావు మృగరాజు ముఖం మాదిరి వుంటుంది. ఇక సట్లెజ్ నది ఏనుగు ముఖ ద్వారం నుండి ఉద్భవించి గజగమనాలు ఒలికిస్తూ ప్రవహిస్తూ వుంటుంది. మానస సరోవరం తీరంలో ఔషధ విలువలు కలిగిన అమూల్యమైన అనేక వనమూలికలు లభిస్తూ వుంటాయి. అంతేగాక స్వర్ణ రజస్సుతో మిళితమైన ఇసుక కూడా సరోవర తరంగాలతో పాటు కొట్టుకుని వస్తూ వుంటుంది.

**రావణ సరోవరం**

మానస సరోవరానికి కొద్ది మైళ్ల దూరంలో రాక్షస సరోవరం లేక రావణ సరోవరం అనే పేరుగల మరో సరస్సు వుంది. రావణాసురుడు శంకరుణ్ణి ప్రసన్నం చేసుకోడానికి తపమాచరించినట్టు ప్రతీతి. రావణ సరస్సు గర్భంలో మునిగిపోయి ఐదు పర్వతాలున్నాయని కూడా అంటారు. రాక్షస సరోవరం 77 మైళ్ల వైశాల్యంలో విస్తరించుకుని వుంది. ఈ సరస్సులోకి మానస సరోవరంలో నుండి నీరు వచ్చి చేరుతూ వుంటుంది. గంగాఛు అనే మార్గం ద్వారా మానస సరోవరంలో నుండి జలం రావణ సరస్సులోకి చేరుతూ వుంటుంది. ఇందుకు సంబంధించి ఓ చక్కని కథ కూడా టిబెట్‌లో ప్రచారంలో వుంది.

**విషాదం కూడా**

ఇంతటి అద్భుత సౌందర్యంలోనూ ఆనంద దృశ్యాలలోనూ అంతులేని విషాదం కూడా అప్పుడప్పుడూ చోటు చేసుకుంటూ వుంటుంది. సరోవరంలోని నీరు గడ్డకట్టుకుపోయినప్పుడు వేలాది చేపలు కూడా మంచుగడ్డలతో బిగుసుకుపోతాయి. సజీవంగా మంచు సమాధి అయిపోయిన ఈ చేపలు మంచు గడ్డలలోంచి కనపడుతూనే వుంటాయి కూడా. అలాగే బాతులు, హంసలు వాటి చిన్న పిల్లలతో సహా హఠాత్తుగా మారే వాతావరణ ప్రభావానికి గురై మంచు గడ్డల్లో బిగుసుకుపోతాయి. ఒక్కోసారి గొర్రెలు, మేకలు కూడా ఈ ప్రాంతంలోని ప్రకృతి వైచిత్యం వల్ల మంచు సమాధిలో మునిగిపోతూ వుంటాయి. ఇటువంటి దృశ్యాలు మానస సరోవర ప్రాంతంలో సర్వసామాన్యమే.

**సరోవర ధ్వనులు**

నిర్మలమైన మానస సరోవరంలో నుండి ఒక్కొక్కసారి వింత వింత శబ్దాలు వినపడుతూ వుంటాయి. ఈ శబ్దాలు జనవరి నెలలో వినపడడం ప్రారంభించి వసంతం అడుగు పెట్టేవరకు కొనసాగుతూ వుంటాయి. ఈ మధ్య కాలంలో అదివరకు సరోవరంలో గడ్డకట్టిన మంచు శతసహస్ర శకలాలుగా విడివడి క్రమంగా కరిగి చివరికి వినిర్మలమైన శుద్ధమైన పవిత్ర జలంలో కళకళలాడుతూ ఉంటుంది.

ఇన్ని వింతలకు ఆలవాలమైన పవిత్రమైన మానస సరోవరాన్ని సందర్శించి పుణ్యం మూట కట్టుకోవాలని భక్తులు తహతహలాడుతూ వుంటారు. అయితే చైనా వారి ఆధీనంలో ఉన్న కారణంగా మానససరోవర ప్రాంతాన్ని దర్శించడానికి వారినుండి అనుమతి పొందాల్సిన అవసరం వుంది. ఇటీవల నిబంధనలను సులభతరం చేసి మానస సరోవరాన్ని యాత్రికులు సందర్శించే వీలును చైనా ప్రభుత్వం వారు కల్పిస్తున్నారు. దాంతో భక్తుల పాలిట కొంగు బంగారం లాంటి మానస సరోవర యాత్ర కాస్త సుగమం అయింది.

★



అట్టమీది కథ

# ఆటల రారాణి సైనా

భారత బ్యాడ్మింటన్ రంగం ఇప్పుడు నూతనోత్తేజంతో నిండిపోయింది. ఆనందడోలికల్లో తేలిపోతోంది. బ్యాడ్మింటన్ హబ్‌గా పేరొందిన హైదరాబాద్ నగరమయితే మరింతగా మురిసిపోతోంది. దీనంతటికీ కారణం ప్రపంచ బ్యాడ్మింటన్‌లో రెండో ర్యాంకు సాధించిన సైనా నెహ్వాల్. 15 వరుస విజయాలు..రెండు వారాల తేడాలో మూడు వరుస టైటిళ్లను చేజిక్కించుకున్న సైనా ఇప్పుడు క్రీడాకారులకు సరకొత్త మార్గదర్శి. హర్యానాలో పుట్టి తెలుగుతల్లి ఒడిలో పెరిగిన సైనా భరతమాత ముద్దుబిడ్డగా విశ్వవేదికలపై సంచలన విజయాలతో మువ్వన్నెల జెండాను రెపరెపలాడిస్తోంది. భారతావని కీర్తిసిగలో కలికితురాయిలా వెలుగులు విరజిమ్ముతున్న ఆటల రారాణి సైనా నెహ్వాల్ గురించే ఈ వారం అట్టమీది కథ.

-బి. అమరనారాయణ

**మూ**డు వరుస ఆదివారాలు (జూన్ 13, 20, 27)..మూడు అద్భుత విజయాలు..విజేత ఒక్కరే. రంగ ప్రవేశం చేసినప్పటి నుంచి సంచలన విజయాలకు మారుపేరుగా నిలిచిన ఆ విశ్వవిజేత హైదరాబాదీ షట్లర్ సైనా నెహ్వాల్. యావత్ భారతావనిలో..ఆ మాటకొస్తే ప్రపంచ బ్యాడ్మింటన్ రంగంలో మార్మోగుతున్న సంచలన నామం సైనానే. ప్రపంచ బ్యాడ్మింటన్ ర్యాకింగ్స్‌లో 64791.2637 పాయింట్లతో ఆమె రెండో ర్యాంక్‌కు చేరుకుంది. ఒకప్పుడు రెండు లక్షల రూపాయల స్పాన్సర్‌షిప్ చేయడానికే దూరంగా ఉండిన కార్పొరేట్ దిగ్గజాలు ఇప్పుడు మేమంటే మేమంటూ సైనా ఇంటి వద్ద ప్రకటనల కాల్షీట్ల కోసం బారులు తీరుతున్నారు. 'న రత్నం అన్వేష్యతి మృగ్యతేహి హితత్' (రత్నం వెతుక్కుంటూ వెళ్లదు.. వెతకబడుతుంది) అని మహాకవి కాళిదాసు తన 'కుమార సంభవం'లో ఓ సందర్భంలో చెబుతారు. సైనా నెహ్వాల్ విషయంలో ఈ మాటలు అక్షర సత్యాలయ్యాయి. విజయాలు, ర్యాంకులు ఆమెను వెతుక్కుంటూ వచ్చాయి. ఇంతటి ఘనవిజయాలు రాత్రికిరాత్రే వచ్చేయలేదు. సంచలనాల వెనుక తన నిరంతర శ్రమ, మానసిక ధైర్యం, శారీరక దారుఢ్యం కోసం పాటించిన కఠిన ఆహార నియమాలు వున్నాయి. సరదాలకు వేసిన కళ్లెం... ఆటపై నిలిపిన ఏకాగ్రత..వీటికి తోడు తల్లిదండ్రుల త్యాగం, గురువు పుల్లెల గోపీచంద్ శిక్షణ సమ్మిళిత ఫలితం. వీటన్నింటికంటే సాధించాలన్న పట్టుదల. సాధిస్తానన్న కసి, విశ్వాసం ఆమెలో మెండుగా ఉండటం. ఇండియన్ ఓపెన్ గ్రాండ్ ప్రిక్స్ గోల్డ్ (జూన్13), సింగపూర్ ఓపెన్ సూపర్ సిరీస్(జూన్20), తరువాత ఇండోనేషియన్ ఓపెన్ సూపర్ సిరీస్(జూన్27)లో హ్యాట్రిక్ విజయం సాధించి జకార్తా నుంచి తిరిగొచ్చినప్పుడు.. శంషాబాద్‌లోని రాజీవ్‌గాంధీ విమానశ్రయంలో స్వాగతం పలికేందుకు ఆమె తల్లిదండ్రులు, గోపీచంద్‌తో పాటు వందలాదిగా తరలివచ్చిన అభిమానులను చూసి అవధులు లేని ఆనందంతో సైనా మునిగితేలింది. 'నేను సాధించా' అంటూ విజయ నినాదం చేసింది. అంతే అటు నుంచి ఆమె నేరుగా తన క్రీడా కీర్తికి మూలస్థావరమైన గచ్చిబౌలిలోని పుల్లెల గోపీచంద్ నిమ్మగడ్డ ఫౌండేషన్ బ్యాడ్మింటన్ అకాడమీకి వెళ్లింది. ఆమె

## వ్యక్తిగతం

పూర్తిపేరు : సైనా నెహ్వాల్
హ్యాపీ బర్త్‌డే : మార్చి 17, 1990
జన్మస్థలం : హర్యానా లోని హిసార్
పెరిగింది : హైదరాబాద్
తల్లిదండ్రులు : హర్‌వీర్‌సింగ్ నెహ్వాల్, ఉష
తోబుట్టువులు : చంద్రాంశు(అక్క)
ఎత్తు : 5.5 అడుగులు
బరువు : 60 కిలోలు
చేతివాటం : కుడి
కోచ్ : పుల్లెల గోపీచంద్, అతిక్ జవహరీ
ప్రస్తుత ర్యాంకు : 2 (మహిళల సింగిల్స్)



# దుస్తులు కొనేది అమ్మానాన్నే..


అమ్మానాన్నా సోదరితో...

సైనా దుస్తులను అమ్మానాన్నలే ఢిల్లీ నుంచి కొనుక్కొస్తుంటారు. వారు తెచ్చే జాతీయ పతాకంలోని మూడు రంగుల హెయిర్ క్లిప్పులంటే సైనాకు ఎనలేని మమకారం. రెండేళ్ల కిందటి వరకు శాకాహారిగా ఉన్న సైనా ప్రోటీన్లు అధికంగా లభిస్తాయన్న సలహాతో ఇప్పుడు మాంసాహారం కూడా తీసుకుంటోంది. అందుకే తను కోరినప్పుడల్లా సైనా తల్లి ఘుమఘుమలాడే చికెన్ వండి స్వయంగా వడ్డిస్తారు. ఏదేమైనా పురుషుల బ్యాడ్మింటన్లో 16 వ ర్యాంకు సాధించిన చేతన్ ఆనంద్ అన్నట్లు భారత్‌లో బ్యాడ్మింటన్‌కు నేడు అధిక ప్రాధాన్యత లభిస్తోందంటే అది సైనా వల్లే. ఆమె సాధించిన విజయాలు భరతమాతకు కీర్తిని తెచ్చిపెడ్తున్నాయి. కొత్తనీరు వస్తే పాత నీరుకు చోటుండదు. కొత్తతరం మరింతగా రాణించి దూసుకురావాలన్నది సైనా ఆకాంక్ష. అప్పటివరకు భారత బ్యాడ్మింటన్ యవనికపై ఆమె మకుటంలేని మహారాణి. ఆటల రారాణి.

అకుంఠిత దీక్షకు, బ్యాడ్మింటన్ పట్ల తనకున్న నిబద్ధతకు ఇది ఓ తార్కాణం మాత్రమే. వరుస విజయాలు సాధిస్తూ పోవడమే తన కర్తవ్యమని, ర్యాంకులు వాటంతట అవే వస్తాయని సైనా తరుచూ చెబుతుంటుంది. ఆటల్లో విజయాలు సాధిస్తూ వెళ్తుంది. వాటి వెంటే ర్యాంకులు, పేరు ప్రతిష్టలు వెతుక్కుంటూ వచ్చేస్తాయి. బ్యాడ్మింటన్‌లో ప్రపంచ నంబర్‌వన్ స్థానాన్ని చేరుకునేందుకు ఆమె వేయాల్సింది ఒక్క అడుగు మాత్రమే. ఆగస్టు 23న పారిస్‌లో జరిగే ప్రపంచ బ్యాడ్మింటన్ కప్‌లో ఆమె విజేతగా నిలిస్తే ఆ ఒక్క మెట్టు ఎక్కేసినట్టే. జగజ్జేతగా ఆవిర్భవించేందుకు సైనాకు అర్హత ఉందనీ, ఆ సత్తా కూడా తనకు ఉందని క్రీడా నిపుణులు విశ్లేషిస్తున్నారు.

### నాన్న కృషి

నేడు భారత్‌లో అగ్రశ్రేణి అథ్లెట్ ఎవరంటే..వచ్చే సమాధానం సైనానే అంటే అతిశయోక్తి కాదు. ఈ విజయపరంపరలో సైనా తండ్రి హరవీర్ త్యాగం, కృషి మరువలేనిది. ప్రమోషన్లు వచ్చినా.. హైదరాబాద్ విడిచి వెళ్లాల్సివస్తుందని ఆయన వాటిని తృణప్రాయంగా వదులుకున్నారు. హర్యానాలోని హిసార్‌లో ఉన్న హర్యానా వ్యవసాయ విశ్వవిద్యాలయంలో సైనా తండ్రి హరవీర్ సింగ్ నెహ్వాల్ కీటక శాస్త్రజ్ఞుడిగా పని చేశారు. తల్లి ఉష గృహిణి. సైనా పుట్టింది హిసార్‌లోనే. ఆమె అమ్మానాన్నలిద్దరూ బ్యాడ్మింటన్ క్రీడాకారులు కావడం విశేషం. వారిద్దరూ హర్యానా ఛాంపియన్లు కూడా. తమలాగే తమ పిల్లలు చక్కని క్రీడాకారులుగా రాణించాలన్న తలంపుతో హరవీర్ సింగ్ కుటుంబం మన రాష్ట్రానికి తరలివచ్చింది. హైదరాబాద్‌లోని భారత వ్యవసాయ పరిశోధనా మండలికి చెందిన నూనె విత్తనాల పరిశోధన సంచాలకుల కార్యాలయానికి హరవీర్ మారారు. వీరికి ఇద్దరూ కూతుళ్లే. సైనా చిన్న కుమార్తె. క్రీడల పట్ల బాగా ఆసక్తి చూపేది. పెద్ద కూతురు అంత ఆసక్తి కనబర్చేది కాదు. ఆమె ఇప్పుడు గుర్గావ్‌లో ఎంబిఎ చేస్తోంది.

### ఎనిమిదేళ్లకే రాకెట్

సైనాకు 1998లో జూడో, కరాటేలను పరిచయం చేశారు తల్లిదండ్రులు. అయితే వాటిపట్ల ఆమె అంత ఆసక్తి చూపలేదు.. ఎనిమిదేళ్ల వయసులో బ్యాడ్మింటన్ రాకెట్ చేపట్టింది. తండ్రి చేయూత నిచ్చారు. తమ ఇంటికి 20 కిమీ దూరంలో ఉన్న లాల్‌బహదూర్ స్టేడియానికి సైనాను తనే స్వయంగా తీసుకెళ్లి బ్యాడ్మింటన్‌లో మెళకువలు నేర్పించసాగారు. శాప్ క్రీడా శిక్షకుడు పిఎస్ఎస్ నాని ఆమెకు శిక్షణనిచ్చేవారు. ఆటపై సైనాకు మరింత ఆసక్తి పెరిగింది. ఆ తర్వాత ద్రోణాచార్య అవార్డు గ్రహీత ఎస్ఎం ఆరీఫ్ వద్ద నాలుగేళ్ల పాటు శిక్షణ ఇప్పించారు. ప్రస్తుతం పుల్లెల గోపీచంద్ అకాడమీలో గోపీచంద్ మార్గదర్శకంలో ఆమె శిక్షణ పొందుతోంది. సైనా క్రీడా షెడ్యూల్ మొదలుకొని ఆహారం తదితర అన్ని విషయాలు గోపీచంద్‌కే అప్పజెప్పారు సైనా తల్లిదండ్రులు. ప్రారంభంలో సైనా వెంట హరవీర్ వెళ్లేవారు. కోర్టులో సైనా ఆటతీరు పట్ల ఆతృతతో ఆందోళనకు గురికావడంతో ఇప్పుడు వెళ్లట్లేదు. అన్ని బాధ్యతలు గోపీవే. రత్నంలా తేజోమయంగా ఉన్న సైనా ఆటతీరుకు మెరుగులు దిద్దింది ముమ్మాటికీ ఆయనేనంటారు సైనా తల్లిదండ్రులు. ఇందుకు ఆయనకు తామెంతో రుణపడి ఉన్నామని వినమ్రత చాటుకుంటారు.

### కఠోర శ్రమ

సైనాను హరవీర్ చినప్పటి నుంచి సరదాలకు, విహారాలకు దూరంగా ఉంచారు. శ్రద్ధాశక్తులన్నీ ఆటమీదే కేంద్రీకరించేటట్లు చూశారు. ఏవి పడితే అవి తిననిచ్చేవారు కాదు. వారానికో ఐస్‌క్రీం మాత్రమే కొనిచ్చేవారు. సినిమాలు కూడా చాలా అరుదుగా చూడనిచ్చేవారు. సైనా ఆసక్తి కూడా బ్యాడ్మింటన్ రాకెట్‌పైనే ఉండటంతో హరవీర్ దంపతులకు ఇవన్నీ చాలా తేలికయ్యాయి. వారు తీసుకున్న ఈ నిర్ణయం సైనాకు ఎంతగానో ఉపకరించింది. బ్యాడ్మింటన్ కోర్టులో ప్రత్యర్థి స్మాష్‌లకు, ప్రతిగా స్మాష్‌లతో చెలరేగిపోవాలంటే శారీరక దారుఢ్యం, మానసిక స్థైర్యం, ఏకాగ్రత ఎంతో అవసరం. సైనా మాటల్లోనూ ఇదే అంశం తరచూ ప్రస్తావన కొస్తుంటుంది. మానసిక స్థైర్యం, ఏకాగ్రత కోసం గోపీచంద్ బ్యాడ్మింటన్ అకాడమీలో ఆమె వారంవారం యోగా, ధ్యానం కూడా చేస్తుంది. ఎస్ఎం ఆరీఫ్ వద్ద గోపీచంద్, సైనా కలిసి కోచింగ్ తీసుకున్నారు. అప్పుడే సైనా గోపీచంద్ ఆటతీరుపై మక్కువ కనబర్చేది. ఇప్పుడు తన అభిమాన క్రీడాకారుని చేతుల్లోనే సైనా తర్ఫీదు పొందుతుండటం విశేషం.

## ఎంతో అనుభవజ్ఞురాలు : గోపీచంద్

గోపీచంద్ ఏ ఆశయంతో అయితే అకాడమీని నెలకొల్పారో..ఆ ఆకాంక్షను సైనా నెరవేరుస్తోంది. బ్యాడ్మింటన్ ధ్రువతార సైనా ఆట తీరు గురించి గోపీ ఏమంటారంటే..'కోర్టు లోపల బయట తన బలాలేమిటో, బలహీనతలేంటో ఆమెకు బాగా తెలుసు. ప్రముఖులూ, గట్టి పోటీదారులూ అయిన కొందరు ఆటగాళ్లతో ఆడడమే కాకుండా, వారిని ఓడించిన అనుభవం కూడా ఉండడంతో మానసికంగా సైనా ఇప్పుడు ఎంతో అనుభవజ్ఞురాలు. ఈ అనుభవానికి, ఆమె ఆశావాదం కూడా తోడవడంతో ఆమె తన అత్యుత్తమ ఆటతీరును ప్రదర్శిస్తూ సవాళ్లను దీటుగా ఎదుర్కోవడానికీ, ప్రత్యర్థులను నిరాయుధులను గావించడానికి వీలవుతుంది. [illegible]కు సాధించిన ఆమె త్వరలోనే అగ్రస్థానాన్ని కూడా చేరుకుంటుంది' అని ఆయన ఆకాంక్షను వ్యక్తం చేశారు.

**2010:** ఇండియా ఓపెన్ గ్రాండ్ ప్రిక్స్ గోల్డ్, సింగపూర్ ఓపెన్ సూపర్‌సిరీస్, ఇండోనేషియా ఓపెన్ సిరీస్‌లు మూడింటినీ వరుసగా గెల్చుకోవడం. వీటి ఫైనల్ మ్యాచ్‌లన్నీ వరుసగా ఆదివారమే జరగడం విశేషం. వీటి ఫైనల్స్‌తో పాటు సైనా వరుసగా 15 మ్యాచ్‌లలో విజయం సాధించింది.

**2009:** ఇండోనేషియన్ ఓపెన్ సూపర్ సిరీస్ గ్రాండ్ ప్రిక్స్‌లో ప్రపంచ 3వ నెంబర్ క్రీడాకారిణి అయిన చైనాకు చెందిన లిన్‌వాంగ్‌ను ఓడించింది. దీంతో బ్యాడ్మింటన్ వరల్డ్ ఫెడరేషన్ సూపర్ సిరీస్‌ను గెలుచుకున్న తొలి భారతీయురాలుగా సైనా ఘనత సాధించింది. కేవలం 48 నిమిషాల్లో 12-21, 21-18,21-9 పాయింట్లతో సైనా తన ప్రత్యర్థిని చిత్తు చేసింది.

# విజయప్రస్థానంలో మణిహారాలు

అర్జున అవార్డు అందుకుంటూ...

**2008:** ప్రపంచ జూనియర్ ఛాంపియన్ అయ్యింది. ఆసియా క్రీడోత్సవాల్లో ఛాంపియన్, ప్రపంచ ఆరవ నంబర్ క్రీడాకారిణి అయిన హాంకాంగ్‌కు చెందిన వాంగ్ చెన్‌ను ఓడించి, బీజింగ్ ఒలింపిక్స్‌లో క్వార్టర్ ఫైనల్స్‌లో ప్రవేశించింది. కానీ ఇండోనేషియాకు చెందిన మరియా క్రిస్టిన్ యులియాంటీ చేతిలో ఓడిపోయింది.

**2007:** నేషనల్ సీనియర్ ఛాంపియన్స్‌లో గెలిచింది. జాతీయ క్రీడాంగణంలో సీనియర్ స్థాయిలో సైనా సాధించిన తొలి విజయం అదే. ఆ తర్వాత గౌహతిలో జరిగిన నేషనల్ గేమ్స్‌లో స్వర్ణపతకం సాధించింది.

### మహిళలు క్రీడల్లో రాణించాలంటే...

అద్భుత విజయాలు సాధిస్తూ దూసుకుపోతున్న సైనాను క్రీడల్లో మహిళలు రాణించాలంటే ఏమి చేయాలన్న ప్రశ్నకు సరికొత్తదైన, నిజానికి వాస్తవికమైన సమాధానమిచ్చింది. భారత మహిళలు క్రీడల్లో రాణించాలంటే చిన్నవయస్సులోనే క్రీడల్లోకి ప్రవేశింపజేయాలంటుంది. కనీసం ఏడు, ఎనిమిదేళ్ల వయస్సులోనే బాలలను క్రీడల్లో వేయాలని సైనా చెబుతోంది. చైనా, కొరియాలో అయితే మూడు, నాలుగేళ్ల వయసులోనే చిన్నారులను క్రీడా శిక్షణ ఇస్తారని, అందుకే వారు అంతటి శారీరక దారుఢ్యంతోనూ, ఫ్లెక్సిబులిటితోనూ ఉంటారని ఆమె గుర్తు చేసింది. సైనాను ప్రారంభంలో ఇబ్బంది కల్గించింది కూడా చైనా, కొరియన్ల దేహ దారుఢ్యమే. 'ఒక్కోసారి వీరేం తింటారు..ఇంత దృఢంగా ఉన్నారు' అని కోర్టులో తనకు అనిపించినట్లు సైనా ఓ సందర్భంలో చెప్పింది కూడా. ప్రపంచంలో రెండో ర్యాంకు సాధించిన సైనా లక్ష్యం ఇక నంబర్‌వన్ పైనే. 'నేను ఇప్పుడు మూడో ర్యాంకును..తర్వాత రెండో ర్యాంకును సాధించా..ఇక ఒక్క అడుగే. నెంబర్‌వన్ ర్యాంక్‌ను కూడా సాధిస్తానన్న విశ్వాసముంది' అని జకార్తా నుంచి వచ్చిన అనంతరం ఆమె అభిమానుల హర్షధ్వానాల మధ్య ప్రకటించింది.

### ఆట స్టైలే వేరు

సైనా ఆటతీరు ప్రత్యర్థులకు ఒక్కపట్టాన అర్థంకాదు. ఆమె చెలరేగిపోతే ప్రత్యర్థి తలొగ్గాల్సిందే. కోర్టు లోపల, వెలుపల తన బలాలు, బలహీనతలేంటో సైనాకు స్పష్టంగా తెలుసు. కోర్టులో ఎంతో దూకుడుగా ఆడుతుంది. ఆఫ్ స్మాష్, గ్రౌండ్‌స్ట్రోక్‌లతో ప్రత్యర్థిపై సైనా అస్త్రాలు సంధిస్తుంది. అంతేకాదు! కోర్టులో చురుగ్గా, వేగంగా కదులుతుంది. ప్రత్యర్థి ఆటను వేగవంతంగా అవగాహన చేసుకొని వారి ఆటను కుప్పకూలుస్తుంది. గుక్కతిప్పుకొనే తీరిక లేకుండా ఆఫ్ స్మాష్‌లు సంధిస్తుంది. విదేశీ ప్రత్యర్థులతో పోలిస్తే సైనాకు మానసిక స్థైర్యం ఎక్కువ. ప్రత్యర్థి ఒత్తిడికి లోనైతే విజయం సైనాదే. మొదటి సెట్‌లో ప్రత్యర్థి ఎక్కువ పాయింట్లు పొందినా సైనా ఒత్తిడికి లోనవ్వదు. ప్రత్యర్థి బలహీనతలను ఆకళింపు చేసుకొని రెండో సెట్‌లో విరుచుకుపడుతుంది. కోర్టంతా తిప్పి ప్రత్యర్థిని ముప్పతిప్పలు పెడుతుంది. సైనా మాటల్లోనే చెప్పాలంటే చైనీయులు, కొరియన్లు శారీరంగా దృఢంగా ఉంటారు. కానీ వారు ఒత్తిడిని తట్టుకోలేరు. సైనాకు అంతర్జాతీయ వేదికలపై కలిసొచ్చే విషయాల్లో ఒత్తిడిని జయించడం ప్రధానమైనది. అందుకే ఆమె తనకన్నా వయస్సులో పెద్దవారిని సైతం చిత్తు చేస్తుంటుంది.

## కెరీర్‌లో మైలురాళ్లు

**2003 :** చెకోస్లోవియా జూనియర్ ఓపెన్ - విజేత
**2004 :** కామన్వెల్త్ యూత్ గేమ్స్ - వెండి పతకం
**2005 :** ఆసియా శాటిలైట్ బ్యాడ్మింటన్ టోర్నమెంట్ - విజేత
**2006 :** కామన్వెల్త్ గేమ్స్ - కాంస్య పతకం
**2006 :** ఫిలిప్పైన్స్ ఓపెన్ బ్యాడ్మింటన్ -విజేత
**2006 :** ఆసియా శాటిలైట్ బ్యాడ్మింటన్ టోర్నమెంట్ - విజేత
**2007 :** జాతీయ బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్ - విజేత
**2007 :** జాతీయ క్రీడలు - స్వర్ణపతకం
**2008 :** చైనీస్ తైపీ ఓపెన్ గ్రాండ్ ప్రిక్స్ గోల్డ్ - విజేత
**2008 :** జాతీయ బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్ - విజేత
**2008 :** కామన్వెల్త్ గేమ్స్ - స్వర్ణపతకం
**2008 :** బిడబ్ల్యుఎఫ్ వరల్డ్ జూనియర్ ఛాంపియన్‌షిప్ - విజేత
**2008 :** బిడబ్ల్యుఎఫ్ సూపర్ సిరీస్ మాస్టర్స్ ఫైనల్ - సెమీ ఫైనలిస్ట్
**2009 :** అర్జున అవార్డ్
**2009 :** ఇండోనేషియా సూపర్ సిరీస్ - విజేత
**2009 :** బిడబ్ల్యుఎఫ్ వరల్డ్ ఛాంపియన్‌షిప్ - క్వార్టర్ ఫైనలిస్ట్
**2009 :** ఇండియన్ ఓపెన్ గ్రాండ్ ప్రిక్స్ - విజేత
**2010 :** పద్మశ్రీ అవార్డు
**2010 :** ఆల్ ఇంగ్లండ్ సూపర్ సిరీస్ - సెమీ ఫైనలిస్ట్
**2010 :** ఆసియా బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్ - కాంస్యం
**2010 :** ఇండియా ఓపెన్ గ్రాండ్ ప్రిక్స్ గోల్డ్ - విజేత
**2010 :** సింగపూర్ ఓపెన్ సూపర్ సిరీస్ - విజేత
**2010 :** ఇండోనేషియా ఓపెన్ సూపర్ సిరీస్ - విజేత (రెండోసారి)

### అకాడమీ అంటే ప్రాణం

భారత్ నేడు బ్యాడ్మింటన్‌లో ఉన్నత స్థాయికి చేరుకున్నా ఆస్థాయిలో శిక్షణ ఇచ్చే సంస్థలు లేవు. ఈ లోటును గమనించే ఆల్‌ఇంగ్లండ్ బ్యాడ్మింటన్ విజేత పుల్లెల గోపీచంద్ 2004లో పుల్లెల గోపీచంద్ నిమ్మగడ్డ ఫౌండేషన్ బ్యాడ్మింటన్ అకాడమీని గచ్చిబౌలిలో ప్రారంభించారు. ఇది ప్రారంభమైనప్పటి నుంచి సైనా అక్కడే శిక్షణ పొందుతోంది. గోపీచంద్ అకాడమీ అంటే ఆమెకు ఎనలేని మమకారం. నిద్ర లేచిందే తడవుగా ఉదయం ఆరున్నర గంటలకే రాకెట్ చేతపట్టి అకాడమీకి వెళుతుంది. ప్రాక్టీస్‌లో లీనమైపోతుంది. రెండో ర్యాంకు సాధించి ప్రశంసలు పొందుతున్న సైనా జగజ్జేతగా ఎదగడానికి ఒక్కే అడుగు దూరమున్నా అది మరీ అంత తేలికేం కాదు. ఏ క్రీడకైనా మొదటి పది ర్యాంకులు అత్యంత కీలకమైనవి. చిన్నవారు దూసుకొస్తుంటారు. అప్పటికే ఉరకలు వేస్తున్న సీనియర్లు ర్యాంకుల పోటీలో అగ్రభాగానే ఉంటారు. అందుకే సైనా ర్యాంకులకన్నా ఆటలో విజయానికే అధిక ప్రాధాన్యత ఇస్తుంది.

★

# సునాయాసంగా చదివించే... కోటు

లండన్ కోటు ( కథల సంపుటి)
సగ్గు రాజయ్య
వెల : 150/-
12 - 14- 273/1, వినోభా నగర్,
లాల్‌పేట, సికింద్రాబాద్ - 500017.



తెలంగాణా పల్లె జీవనం, జన జీవితం క్షుణ్ణంగా తెలిసిన అనుభవం ఒక వంక, వృత్తిరీత్యా పట్నం బతుకులూ వాటి ఆరాటాలు పోరాటాలు గ్రహించిన అనుభవం మరోవంక జమిలికగా వున్న కథకులు సగ్గు రాజయ్య. ఉద్యోగం చేస్తున్నంత కాలమూ ఆ బాధ్యతలు, ఆ విధి నిర్వహణనే ప్రధానంగా అంటిపెట్టుకుని నలభై ఏళ్ల రైల్వేలో పనిచేసి పదవీ విరమణ చేశాక, పట్టుదలగా ప్రవృత్తిగా కథా రచన పట్ల శ్రద్ధపెట్టి వెలువరించిన కథల సంపుటి 'లండన్ కోటు'. మొదటి కథల సంపుటే అయినా లోకానుభవం పుష్కలంగా ఆర్జించిన వ్యక్తి కావడం వల్ల రచయితగా ఆయన కథల్లో ఆకట్టుకునే అనేక అంశాలు ద్యోతకమవుతాయి. కథ సమకాలీన జీవిత ప్రతిబింబం అనేందుకు దాఖలాగా తానెరిగిన మనుషులు, వాతావరణం తీసుకుని రాజయ్యగారు ఈ కథల పొయ్యి రాజేశారు. ఒక కొసమెరుపు వీరి కథల్లోని ఆకర్షక అంశం.

తెలంగాణాలోని భూకామందులు, పాలేర్ల బతుకులు 'లండన్ కోటు' కథ మంచి అభివ్యక్తీకరణ. బలరాం అనే భూకామందు లండన్ నుంచి తెచ్చిన కోటు అని ఓ పాతకోటుని మల్లయ్యకు అంటగడతాడు. బలరాం మోసాన్ని తండ్రికి సాయిగాడు కథ చివర్లో ప్రత్యక్షపరుస్తాడు. అంతేకాదు తానే ఆ కోటును కోఠీలో మునుపు అమ్మేశానని, అందులో తాను టైలర్ దగ్గర కుట్టించుకున్న రసీదు వుండాలనీ ఆ కోటు జేబులోంచి ఆ రసీదు తీసుకుని ఆనందపడతాడు.

ముప్పై కథల ఈ సంపుటిలో పలు వృత్తాంతాల కథలున్నాయి. మెరుపుకథలో ముసలమ్మ బస్సు ప్రయాణంలో గొలుసు పోగొట్టుకుంటుంది. తిరగు ప్రయాణంలో దాన్ని కాజేసిన పిల్లే 'ఎందుకేసుకుంటారే గిల్టు నగలు' అని ముసలమ్మ ముఖాన విసిరికొట్టి పోతుంది. 'సర్వే ఆఫ్ ఇండియా'ను ముసలమ్మ 'సర్వ పిండి' అనడం నవ్వు తెప్పిస్తుంది.

'కష్టజీవి' కథలో జీవితాన్ని పేదలు గెలుచుకోవడానికి ఎలా కృషి చేస్తారో తెలుస్తుంది. పాలమూరు నుంచి ముంబయ్‌కి కూలి కోసం వెళ్లే యాదయ్య నిజానికి డిగ్రీ పాసయినవాడే. ఉద్యోగం వచ్చే దాకా ఎలాగో బ్రతుకు వెళ్లమార్చేందుకే పంచెకట్టి కూలీగా ముంబయ్ ప్రయాణం కట్టాడని తెలుస్తుంది. టిటిఇ తన కొడుకులను తలుచుకుని యాదయ్యను ప్రశంసిస్తాడు.

'ప్రతీకారం' , 'పడగనీడ' వంటి సినిమాటిక్ కథలు కూడా వున్నాయి ఇందులో. ఏమయినా అనేక జీవితాల వివిధ పార్శ్వాలను స్పృశిస్తూ సాదాసీదాగా రాసిన ఈ కథలు అసహజ అలంకారాలకు, శైలీ విన్యాసాలకు తావివ్వక అందరినీ సునాయాసంగా చదివించగలిగేవి.

- సుధామ

కొత్త పుస్తకాలు

# ఆసక్తికరం...ఉత్కంఠభరితం

పాలెగాడు
ఉయ్యాలవాడ నరసింహారెడ్డి
రచయిత : ఎస్.డి.వి అజీజ్
పేజీలు : 178, వెల : 160/-,
ప్రతులకు కొండా లక్ష్మీకాంతరెడ్డి
2-2-18/31/సి,
డి.డి కాలనీ
ఉస్మానియా విశ్వవిద్యాలయం,
హైదరాబాద్-13

విజ్ఞాన సరోవర ప్రచురణలు హైదరాబాద్ వారు ప్రచురించిన ఈ గ్రంథాన్ని నాటి వీర తెలంగాణా సాయుధ పోరాట యోధుడు, భారత పార్లమెంట్ సభ్యులుగా, ఆంధ్రశాసన సభలో సభ్యునిగా, సభాపక్ష నేతగా, ప్రజాహృదయ నివాసిగా పేరుపొందిన ఆదర్శ కమ్యూనిస్టు మార్క్సిస్టు నేత కా॥భీంరెడ్డి నరసింహారెడ్డి గారికి అంకితం చేయబడింది.

రాయలసీమ రత్నాల్లో ఉయ్యాల వాడ నరసింహారెడ్డి గాథను పాఠశాల స్థాయిలో గతంలో ఒక ఉపవాచకం వుండేది. కాల క్రమంలో కనుమరుగైంది. ప్రజాసేవ చేసేవారి గాథలు... బాల బాలికలకు చిన్న వయస్సులోనే పాఠశాల స్థాయిలోనే ఉపవాచకాలుగా పెట్టి వారిలో దేశభక్తిని రగిలింపచేయాలి. నేటి ప్రపంచీకరణ, మార్కెట్ వినిమయ సంస్కృతిలో... సామ్రాజ్యవాద భావజాలంతో... డబ్బే సర్వస్వంగా భావించే, భ్రమింపచేసే వాణిజ్య సంస్కృతిలో "ఉయ్యాలవాడ" లాంటి వారి జీవితాలు... స్వాగతించి రానున్న తరాలకు బోధించాల్సిన అవసరం ఎంతైనా వుంది. 1847 ఫిబ్రవరి 22వ తేదీన కుంఫిణీ (బ్రిటీష్) ప్రభుత్వంవారు నరసింహారెడ్డిని ఉరి తీశారు. 1877 దాకా "తస్మాత్ జాగ్రత్త! అన్న హెచ్చరికకు గుర్తుగా నరసింహారెడ్డిని శిరస్సు పుర్రెగా మారి మూడు దశాబ్దాలపాటు కోట గుమ్మానికి వేలాడుతూనే వుంది (ఇనుప సంకెళ్ల మధ్య). 1834 రెగ్యులేషన్ ఆక్ట్ సెక్షన్ (8)- (10) కింద ఉరి తీశాం అన్నారు పాలకులు.. .పాలెగాళ్లకు హెచ్చరిక చేస్తూ కుంఫిణీ ప్రభుత్వంపై పోరాడిన యోధుడు నరసింహారెడ్డి. ఆంగ్లేయులపై పల్నాటి హనుమంతు, సరసింహారెడ్డి, కట్టబ్రహ్మన లాంటి వాళ్లు.. ఆ తరువాత అల్లూరి సీతారామరాజు లాంటి వాళ్ల చరిత్రలు పిల్లల్ని, పెద్దల్ని రోమాంచితుల్ని చేస్తాయి. దేశభక్తిని ప్రేరేపిస్తాయి. జాతరతో ప్రారంభమై.... బడుగుజాతుల జీవితాలు... కొలుపుల ఆచారాలు...హిందూ మహ్మదీయ మైత్రికి నరసింహారెడ్డి చేసిన కృషి... ఆంగ్లేయులపై తిరగబడ్డ జాగీరుదార్లు, చివరకు ప్రజాయోధుని ఉరితీయడం.. తుదిదాకా నాయకుడిని కండబలంతో అండగా వున్న యోధాగ్రేసరుడు ఓబయ్య, నారాయణరాజు, పాపాఖాన్ యొదలైన జాగీరుదారులెందరో ఈ ఉద్యమానికి అండగా నిలిచి అండమాను ద్వీపవాసులవ్వడం... వీర రైతాంగ యోధుల గాథలు... పోరాటాలు... ఈగ్రంథంలో ఆసక్తికర సన్నివేశాలతో ఉత్కంఠ భరితంగా కవి ఈ నవల రాశారు. ఆంగ్లేయులపై తొలిసారిగా తిరుగుబాటు చేసిన "సిరాజుద్దౌలా"(1757) ఐతే దక్షిణా పథంలో ఆంధ్రాలో నరసింహారెడ్డి నిలుస్తారు. హైదరాలి, అతని పుత్రుడు టిప్పుసుల్తాన్... ఆంగ్లేయుల్ని పలుసార్లు ఓడించి తరిమేశారు. నిజాం నవాబు, మరాఠీ పీష్వాల సహాయ సహకారాలతో 1799 టిప్పు ఓడిపోవడం, మృతి, ఆతర్వాత నిజాం ఏలుబడి... 1800 సం॥ నిజాం బ్రిటీష్ వారికి సీడెడ్ డిస్ట్రిక్ట్స్‌గా కర్నూల్, కడప, బళ్లారి, అనంతపురం ఆంగ్లేయుల వశం...పాలెగాండ్రు (పాలకులు... స్థానిక జాగీర్దార్లు) ఆంగ్లేయులపై పోరాటం... ఇలా ఎంతో ఆసక్తికరంగా ఈ పోరాట వీరుని గాథ సాగింది. 28 అధ్యాయాలుగా ఉన్న 'ఉయ్యాలవాడ' చరిత్ర చక్కటి పాఠ్యగ్రంథం లాంటి నవల.

-తంగిరాల చక్రవర్తి

కథ

# డాక్టర్ అయ్యాక...

**వై. కుసుమకుమారి**

**కి**రణ్‌కు టెన్తులో స్కూలుకే ఫస్టువచ్చింది. అప్పుడు పత్రికా విలేకర్లు వచ్చి ఫోటో తీసుకుని నీవు ఏం చదవాలనుకుంటున్నావు ఏం చేయాలనుకుంటున్నావు అని ప్రశ్నించారు. దానికి కిరణ్ "నేను డాక్టర్ కావాలి. నా చుట్టూ ఉన్న సమాజంలో వైద్య చికిత్సకు అవకాశం లేనివారికి నేను నావైద్యంతో రక్షిస్తాను" అని చెప్పాడు. "అంటే ఉచితంగా సేవలు అందిస్తావన్నమాట" అని విలేకరి అడిగితే పక్కనే ఉన్న తల్లి మురిసిపోయి కొడుకును గట్టిగా హత్తుకుని "తప్పకుండా చేయరా తండ్రీ" అని దీవించింది. ఇదంతా మరుసటి రోజు పత్రికలో వచ్చింది.

ఆపేపర్‌ను పటం కట్టించి గదిలో గోడకు వేలాడదీసింది తల్లి. తండ్రి కూడా కొడుకుని డాక్టర్‌గా చూడాలనే ఆశలో ఉన్నాడు. ఆదిశలో కొడుకుని కార్పొరేట్ కాలేజిలో చేర్పించారు. అక్కడ ర్యాంకుల్లో కిరణ్ ఉన్నాడు. అయితే కాలేజిలో ప్రథముడుగా నిలవలేదు. మూడోవాడిగా నిలిచాడు. ఆవెంటనే ఎమ్‌సెట్‌కు వెళ్లడం ఐదువేలు ర్యాంకు ఆపైన ఓసి కనుక తాను నిత్యం కలకం టున్న ఎమ్‌బిబిఎస్ సీటు సాధించడానికి తలప్రాణం తోకకు వచ్చే దిశలోకి నెట్టివేయబడ్డాడు.

తల్లీ, తండ్రి ఇద్దరూ సర్కార్ దుంపలబడుల్లో టీచర్లు. ఉన్న ఇద్దరు పిల్లల్ని బాగా చదివించుకుని ఉన్నత స్థాయిలో నిలపాలనే ఆశలో ఉన్నారు.

ఇప్పుడు మెడిసిన్ సీటు యాజమాన్యకోటాలో కొంటే 30 లక్షలు పలుకుతోంది. ఆసీటుకై తల్లి ప్రయత్నాలలో పడింది. తను ఇన్నేళ్లుగా దాచుకున్నదంతా ఆసీటు కోసం వెచ్చిం చాలని కావాలంటే వడ్డీలకు తెచ్చేసి కొడుకు కోరిక తీర్చాలి అని తల్లి తపన.

తండ్రి కూడా అంత ధర పెట్టి చదివించడానికి ముందు తటపటాయించినా తప్పదని తన కొడుకైనా ఒక మంచి డాక్టర్ కావాలనే ఆశతో ఆదిశలో అడుగులు వేసాడు. బంధువులు కూడ ఆ దంపతులకు ఎంకరేజ్ చేసారు.

కిరణ్ తల్లి, తండ్రీ పడుతున్న తపన చూసాక ఎందుకో ఇంత డబ్బుపెట్టి తాను చదవడం అంత అవసరమా అని పించింది. తనను మెడికల్ కాలేజికి తీసుకునిపోయి అక్కడ యాజమాన్యం ముందు నిలిపి "మెడిసిన్ సీటుకు మీరు కోరిన ధర చెల్లిస్తాం. ఒకేసారి చెల్లించలేము. మాకు కొన్ని వాయిదాలు ఇప్పించండి" అని కోరారు. దానికి యాజమాన్యంవారు గాదిగా చూసి "వాయిదాలా? ఎందుకు ఇవ్వాలి? ఇదేమైనా మెడిసిన్ సీటు అనుకున్నారా లేక సాదాసీదా డిగ్రీ సీటు అనుకున్నారా మూడేళ్లపాటు వాయిదాలు ఇవ్వడానికి. మొత్తం ఒకేసారి కట్టితీరాలి. అయితే నెలరోజుల్లో మొత్తం జమకావాలి" అని ముఖంమీద గుద్దినట్టు చెప్పారు. అమ్మ వారి కాళ్లావేళ్లా పడిన దృశ్యం కిరణ్‌కు కళ్లముందే కన్పిస్తుంటే కళ్లలో నీళ్లు తిరిగాయి.

మధ్యలో వేరెవరో వచ్చి ఏమీకానట్టు ఒక సీటు కొనేసి వెళ్లిపోయారు.అతడికి యాజమాన్యం గొప్ప గౌరవం ఇచ్చారు. అతడెవరా అని ఆరాతీస్తే మంత్రిగారి పిఏ అని తెలిసింది. అతడు వాయిదాలు కోరనూలేదు. యాజమాన్యం ఇవ్వనూలేదు. కిరణ్ తన తల్లితండ్రితో ఆగదిలో గోడకు చేరగిలబడి అలా ఉన్నాడు. యాజమాన్యం సాయంత్రంవరకు ఉంచేసి వాయిదాలు కుదరవు గాక కుదరవు అని చెప్పి పొమ్మన్నారు. ఉస్సురంటూ వెనుదిరిగారు. ముగ్గురికి నిలువెత్తు నీరసం ఆవహించింది.

కిరణ్‌కు అర్ధరాత్రి మెలకువ వచ్చింది. తాను ర్యాంకు సాధించి ఉంటే ఈ తిప్పలు అమ్మకు నాన్నకు ఉండేవికావు. వారి ఇరవై ఏళ్ల రెక్కలకష్టానికి రెక్కలు వచ్చేవికావు అనిపించింది. కళ్లలో నీళ్లుతిరిగాయి. లేచి తల్లి పక్కనే పడుకుని అమ్మ నుదుటిపై ముద్దు పెట్టాడు. అమ్మకు తెలివిరాలేదు. మత్తుగా నిద్రపోతోంది. మానసికంగా శారీరకంగా బాగా అలసిపోయింది. అందుకే ఒళ్లు తెలియని నిద్రలో ఉంది.

"అమ్మా 30లక్షలతో చదవి నేను సాధించేదేమిటి?" ఆమెకు వినపడకుండా ప్రశ్నించాడు. ఆమె త్రుళ్లిపడి లేచింది. వెంటనే బదులిచ్చింది.

"నిద్రపోలేదా?ఎందుకురా ఆలోచనలతో బుర్ర పాడుచేసు కుంటావు?30కాదురా కోటిరూపాయలైనా నిన్ను చదివిస్తాను. నీ సీటు తెచ్చి నీ చేతిలో పెట్టడం తల్లిగా నా బాధ్యత. మరేం ఆలోచించకుండా నిద్రపో!" తల నిమిరి నిద్రపుచ్చింది.

ఆశ్చర్యపోయాడు.అమ్మ నిద్రపోలేదా?నాలాగునే మెడిసిన్ సీటుకోసం ఆలోచిస్తోందా? తను ఆమెపక్కన పడుకున్నప్పుడు కళ్లు మూసేసిందా? అయ్యో అమ్మా నాకోసం, నాచదువు కోసం ఎంత తపన పడుతున్నావు అని విలవిలలాడాడు. తల్లి తల నిమురుతుంటే ఎంత కాదనుకున్నా బడలిక మానసికంగా అలసినందున కళ్లు బరువెక్కిపోయి అలా నిద్రలోకి జారు కున్నాడు.

మరుసటిరోజు మళ్లీ మెడికల్‌సీటుకై వేట. ఎవరిద్వారా చెప్పించుకునేనా సాధించాలి. నాలుగు వాయిదాలలో చెల్లింపుకై చెప్పిద్దామనే తపనలో ఉన్నారు. వారంరోజులు స్కూలుకు భార్యభర్తలు సెలవు పెట్టి కొడుకు మెడికల్‌సీటుకై నానా ప్రయత్నాలు చేసారు.ఏరోజుకారోజు ఆశ. ఆవెంటనే ఆశ కాస్తా వమ్ముకావడం జరిగిపోతోంది. వారం గడిచిపోయింది. ఎవరి మాట ఆమెడికల్ కాలేజి యాజమాన్యం వినడంటోంది. రెండే రెండు వాయిదాలు అదీ ఒకనెలలో పూర్తిగా చెల్లించేయమంటోంది. ఆమాటమీద నిలబడి పోయారు.వారి మాట, వారి రూల్ శిలాశాసనంగా ఉంది.

లోకల్ ఎమ్ఎల్ఏని వాడాలనుకుంటే ఆమెడికల్ కాలేజి యాజమాన్యంతో నాకు సరిపడదు అని చెప్పి తప్పుకున్నాడు. ఒక జర్నలిస్టు ద్వారా సీట్లు సమకూర్చే దళారి వద్దకు పరుగెత్తారు. ఒకలక్ష ఇస్తే సీటు వాయిదాల చెల్లింపులతో ఇప్పిస్తామన్నారు. అందుకు సిద్ధపడ్డారు.కానీ అదీ వర్కవుట్ కాలేదు.అయితే ఆదళారి నెల్లిమర్లనుంచి కరీంనగర్‌కు మార్చేసి అక్కడ ఇప్పిస్తానని తీసుకుని పోయి అక్కడ ఇప్పించలేక చేతులు ఎత్తేసాడు. ఆప్రయివేట్ కాలేజి చెప్పడం 30లక్షలు.అడ్వాన్సు తర్వాత వాయిదాలు పదివరకు ఇస్తారు కానీ, వాయిదాల్లో ఎక్కడా 30లక్షలు మెన్షన్ చేయరు.అలా ఇస్తే మాకు ప్రాబ్లెమ్ అని చెబుతున్నారు.ఇదేదో తేడాగా ఉందని వదిలేసారు.

కొడుకు మెడికల్‌సీటు కొండెక్కి కూర్చుంది. కొడుకు కోరిక తీరాలి అంటే ఇలా కుదరదు.ఒకేడాది లాంగ్ టెర్మ్ కోర్సు నేర్పించాల్సిందే. ఇంతకు మించి మార్గంలేదు.ఆ దిశలోకి మళ్లారు.

కిరణ్‌కు మెడికల్ సీటుకోసం తన కుటుంబం పడిన పాట్లు గుర్తుకు వచ్చినప్పుడు మనస్సు కకావికలమైపోతుండేది. ఒకరోజు ఉదయం వరండాలో కూర్చుని పేపర్ చదువుతుంటే చలమయ్య పాలుపోస్తూనే కడుపు పట్టుకుని విలవిలలాడాడు.

"ఏమయ్యింది అలా బాధపడ్తున్నావు" అడిగాడు కిరణ్.

"ఏమిటోబాబు అప్పుడప్పుడు భరించరాని నొప్పి పొత్తి కడుపులో వస్తోంది."

"డాక్టరుకు చూపించలేకపోయావా?"

"వాళ్లు నన్ను తినేస్తారు.ఆళ్లతో పడలేం. ధన్వంతరికి చూపితే నాలుగుపొట్లాలు భస్మం ఇచ్చాడు. అవి వేసుకుంటే నిమ్మళిస్తోంది. ఇప్పుడా ధన్వంతరి కూతురు కోసం కలకత్తా వెళ్లాడు. ఎప్పుడొస్తాడో"

"ఒకగంట తర్వాత నువ్వు ఇక్కడికి రా! ఇద్దరం కలిసి డాక్టర్ వద్దకు వెడదాం. నీకు కిడ్నీ ట్రబుల్ ఉంది. ఇలా భస్మాలతో లేపనాలతో జరిగేది కాదు. ప్రాణానికే ముప్పు" చెప్పి పంపేసాడు.

ఒక గంట తర్వాత రిక్షాలో వచ్చాడు చలమయ్య.

"నొప్పి అలానే ఉంది. డాక్టరుకు చూపే అయ్యా! ఇంత చిన్నోడివి నీలో దయ ఉంది. నాలాంటోడి బాధ తెలుసుకున్నావు" అని రిక్షాలో చోటు ఇచ్చాడు. ఇద్దరు కలిసి డాక్టర్ వద్దకు వెళ్లారు.

చిన్నపాటి చెకప్ అయ్యాక "నీకు కిడ్నీ ట్రబులుంది. అది ఏదశలో ఉందో తెలియాలి. ఈటెస్టులు చేయించు అక్కడ డబ్బు చెల్లించు" అని ప్యాడ్‌పై కొంకిరిబింకిరిగా రాసేసి మరోరోగివైపు

**"నువ్వు తెచ్చిన పేషెంటుకు చిన్నస్టోన్ ఉంది.అది పేల్చనక్కర్లేదు. మందులతో పోతుంది. ఆడాక్టర్ వారిని నిలువునా దోచాడు. నాకు వందరూపాయలు ఇవ్వడానికి ఇష్టపడరు. డాక్టర్ మీద పోస్తారు. ఇలా అన్నానని డాక్టర్‌కు చెప్పకు. నువ్వు డాక్టర్ కావాలని సీటుకొందామని వెళ్లావట.**

తిరిగిపోయాడు డాక్టర్. స్కానింగ్‌లు ఇతర టెస్టులు అన్నింటికి 1400 రూపాయలు అని చెప్పి కిరణ్ చేయిచాచాడు.

"నేనంత పెట్టలేను. పాలు అమ్ముకునేవాడ్ని. ఏదో మాత్రలు రాసీమను బాబు పోదాం" పొత్తికడుపు నొక్కుకుంటూ చెప్పాడు.

కిరణ్ అయోమయంగా చూస్తుండగా చలమయ్య కుటుంబం వచ్చి కిరణ్ చేతిలో కాగితం అందుకుని డబ్బు కట్టేసారు.

"ఎందుకురా డబ్బు తగలెడతారు?ఈనొప్పి ఎన్నిసార్లు రాలేదు. మందులకొట్టులో నొప్పి తగ్గించేమాత్ర అడిగితే ఆళ్లే ఇస్తారు. అనవసరంగా వచ్చాను" అని చలమయ్య గొణుక్కున్నాడు.

టెస్టులు అయ్యాయి. స్టోన్ ఫార్మ్ అయ్యింది. ఆపరేషన్ చేసి స్టోన్సు తొలగించాలి. దానికి పదివేలు ఖర్చు తప్పదు అని డాక్టర్ చెప్పాడు. ఆపరేషన్ చేయండి డబ్బు నేను తెస్తాను అని చలమయ్య కొడుకు సిద్ధపడ్డాడు.

"అంత డబ్బు మనకాడెక్కడిది?" చలమయ్య కొడుకుని అడిగాడు.

"నాలుగు ఆవులున్నాయి. రేపే సంతలో ఒకటి అమ్మేస్తాను. అవసరమైతే మిగిలిన ఆవులు అమ్మేస్తాను. ఆవులు చూపించి పదివేలు ఇప్పుడే తెస్తాను."

"ఒరేయ్ ఆ పనిచేయకురా పోయేటోడికోసం ఆవులు అమ్మకు. అవే కదా జీవనాధారం"

"ప్రాణాలు పోతుంటే ఆవులుండి ఏటి సుఖం. నువ్వు కడుపు నొప్పితో విలవిలమంటుంటే చూడలేక ఛస్తున్నాం"

వారిమాటలు వింటున్న కిరణ్, అక్కడే ఉన్న నర్సు ఒకరి ముఖాలు ఒకరు చూసుకున్నారు. కిరణ్ తను వచ్చిన పని అయిపోయిందని మరుసటిరోజు వస్తానని చెప్పి వెళ్లిపోయాడు. ఆరాత్రి చలమయ్యకు ఆపరేషన్ జరిగిపోయింది. ఎలాంటి కత్తికోతలు లేకుండా కిడ్నీ స్టోన్సును పేల్చేసాం అని డాక్టర్ చెప్పాడు. రెండురోజులు హాస్పిటల్‌లో ఉండాలన్నాడు. ఏవో ఇంజక్షన్లు ఇస్తే చలమయ్య గాఢనిద్రలో ఒదిగిపోయాడు.

మరి కడుపునొప్పి రాదు. ఈమందులు రెగ్యులర్‌గా వాడండి అని చెప్పి ఏవేవి తినకూడదో ఒకలిస్టు ఇచ్చేసాడు డాక్టర్. చలమయ్య కుటుంబం సంతోషపడిపోయింది. కిరణ్ వస్తే అతడిని దేవుడన్నారు. నీవు ఇక్కడకి తీసుకురాకుంటే మాఅయ్య బతికేటోడు కాదు. డబ్బు పోయినా మాఅయ్య బతికాడని చలమయ్య కొడుకు ఎత్తిపొగిడాడు.

అప్పుడే నర్సు వచ్చి మీకు ఈరోజే డిశ్చార్జి ఇచ్చేస్తారు.నేను డ్యూటీ దిగిపోతున్నాను. నాకు ఇవ్వాల్సింది ఇవ్వండి అని అడిగింది. అందుకు చలమయ్య కొడుకు ముఖం చాటేశాడు.

"ఇప్పటికే పాడి ఆవు అమ్ముకున్నాను. అదీ ఇక్కడి ఖర్చులకు చాలీచాలకుండా పోయింది. ఇంకేటుందని నీకీయను" గొణుక్కుంటూనే ఒక పదిరూపాయలు ఇచ్చాడు.

ఆమె విసురుగా అతడిపైకి కొట్టి "ఛ మీరు మారరు"

"ఆడాక్టర్ మీలాంటి జలగల్ని ఎలా భరిస్తున్నాడో అని కింద పడిన పదిరూపాయల నోటు అందుకున్నాడు. కిరణ్ చలమయ్య కొడుకుకి నచ్చచెప్పి ఓ యాభై ఇప్పించాడు. నర్సు అయిష్టంగా తీసుకుని గొర్రె కసాయినే నమ్ముతుంది అని వాగుకుంటూ వెళ్లిపోయింది. ఆమాట ఎవరిని ఉద్దేశించి అన్నదో కిరణ్‌కు అర్థంకాలేదు.

ఆసాయంత్రం నర్సు సిన్మాహాలు వద్ద కలిస్తే అడిగాడు.

"నువ్వు తెచ్చిన పేషెంటుకు చిన్నస్టోన్ ఉంది.అది పేల్చనక్కర్లేదు. మందులతో పోతుంది. ఆడాక్టర్ వారిని నిలువునా దోచాడు. నాకు వందరూపాయలు ఇవ్వడానికి ఇష్టపడరు. డాక్టర్ మీద పోస్తారు. ఇలా అన్నానని డాక్టర్‌కు చెప్పకు. నువ్వు డాక్టర్ కావాలని సీటుకొందామని వెళ్లావట. మనకాలనీలో చెప్పుకుంటున్నారు. నువ్వు డాక్టర్ అయ్యాక ఈపేదోళ్లని మధ్యతరగతోళ్లను తినేస్తే నీవు పెట్టిన డబ్బు మూడింతలు వస్తుంది. అందుకే నీకు చెప్పాను" అని చెప్పి థియేటర్‌లోకి వెళ్లిపోయింది.

కిరణ్ ఇంటికి వచ్చి తను వైద్యుడయ్యాక పేదవారికి సేవలు అందిస్తానని చెప్పిన టెన్తుక్లాస్ పేపర్ పటాన్ని చూసి పేలవంగా నవ్వుకున్నాడు.

నిజమే లక్షలు పోసి చదువుకున్నాక ఉచితసేవలు ఎవరు చేయగలరు. అని పకపకమని నవ్వుకున్నాడు. తెరలు తెరలుగా నవ్వాడు. అంతలోనే బడినుంచి తల్లి వచ్చింది ఆమెను చూసి నవ్వాడు. "డాక్టర్లు ఉచితసేవలు అందించలేరమ్మా. అదీ సీటు కొనుక్కుని చదివిన డాక్టర్లు వలన కానేకాదు. నేను సీటు కొనుక్కుని చదవను. నువ్వా ప్రయత్నాలు మరిచేయకు. ర్యాంకు సాధించి సీటు సాధిస్తాను" చెప్పి గాఢంగా నిట్టూర్చాడు. ★

మన దేశంలో కోటీశ్వరులకి కొదవ లేదు. కోట్లు కూడబెట్టాలనుకునేవారికి తక్కువలేదు. కానీ ఇప్పటి వరకూ మనకి లేనిది మన రూపాయికి ఒక అంతర్జాతీయ గుర్తు, గుర్తింపు. అది ఇటీవలే మనకి వచ్చింది. ఈ కొత్త గుర్తు వల్ల రూపాయిని వాడే ఇతర దేశాల (పాకిస్తాన్, నేపాల్, శ్రీలంక, ఇండోనేషియా) నుండి భారత రూపాయిని విశిష్టంగా, ప్రత్యేకంగా చూసే వీలు కలుగుతుంది. ఈ గుర్తు మన దేశ ఆర్థిక వ్యవస్థ పటిష్టతను ప్రకటిస్తుందని భావిస్తున్నారు.

# రూపాయికో చిహ్నం

**- డా|| కాకర్లమూడి విజయ్**

ప్రపంచ వ్యాప్తంగా అతి విస్తారంగా, సులభంగా గుర్తు పట్టే కరెన్సీ గుర్తు (చిహ్నం) డాలర్. కాస్త అటూ ఇటుగా బ్రిటీష్ పౌండ్, ఇప్పుడు యూరో, వాటి సరసన మన రూపాయి గుర్తు కూడా ఠీవిగా నిలబడే రోజు వచ్చింది. అంతర్జాతీయంగా కరెన్సీలకు గుర్తు ఒక హోదాగా పరిగణించబడుతున్న నేపథ్యంలో రూపాయికి ఒక చిహ్నం సమకూరడం ఒక ముందడుగే. అసలు కరెన్సీ సంకేతం అనేది దృశ్యరూప చిహ్నం. ప్రతి కరెన్సీకి ఇప్పటికే కొన్ని సంకేతాలున్నాయి. మన దేశంలో రూపాయికి Rs అని జోడిస్తాం. ప్రస్తుతం చాలా దేశాల్లో డాలర్లు, ఫ్రాంక్‌లు, పౌండ్లు వాడకంలో వున్నాయి. అటువంటి సమస్యలను అధిగమించడానికి అంతర్జాతీయ ప్రామాణీకరణ సంస్థ ఒక కోడ్‌ను రూపొందించింది.

అంతర్జాతీయంగా కరెన్సీ సంకేతాలను ఆయా దేశాల్లో సాధారణంగా వాడుతున్నప్పటికీ వాటి బదులు అంతర్జాతీయ ప్రామాణిక స్థాయి సంకేతాలు (ISO 4217 కోడ్లు) ఉపయోగిస్తుంటారు. ఉదాహరణకి మన రూపాయికి INR అని వాడతారు. అమెరికా డాలర్‌కి USD వాడతారు. ఇవేవీ లేకుండా ఒక ప్రత్యేకమైన గుర్తు ఇప్పుడిప్పుడే మనకి వచ్చింది. ఇప్పటికీ చాలా కరెన్సీలకు ప్రత్యేకమైన గుర్తంటూ లేదు.

## గుర్తుల గతం

కావలసిన వస్తువుల మార్పిడి వ్యవస్థ నుండి ప్రస్తుత కాగితపు, లోహపు ద్రవ్యం వరకూ పరిణామం సుదీర్ఘమయినదే. కొన్ని మిలియన్ల సంవత్సరాల క్రితం ప్రారంభమయిన వస్తు మార్పిడి (బార్టర్) వ్యవస్థ ఇప్పటికీ ప్రభుత్వాల మధ్య వ్యాపార సంస్థల మధ్య చలామణిలో ఉంది. కాగితపు కరెన్సీ క్రీస్తు శకం 806 లో వాడకంలోకి వచ్చింది. తొలి కాగితపు నోట్లు చైనాలో వాడేవారు. సుమారు అయిదు వందల ఏళ్లపాటు ప్రాచుర్యంలో వుంది, 1455 నుండి కొన్ని వందల ఏళ్ల పాటు అదృశ్యమై పోయింది. అప్పటికి ఇంకా ఐరోపాలో కాగితపు కరెన్సీ రాలేదు. ఐరోపాలో కాగితపు కరెన్సీ తొలిసారి స్వీడన్‌లో 1661 లో ప్రవేశపెట్టబడ్డాయి. స్వీడెన్‌లో రాగి నిల్వలు అధికంగా వుండేవి. అందువల్ల ఆ లోహపు విలువ చాలా తక్కువగా వుండేది. ఆ కారణంగా కొన్ని కిలోల బరువు వున్న నాణాలు తయారు చేసేవారు.

## వివిధ కరెన్సీలు- గుర్తులు

పౌండ్ స్టర్లింగ్ ఎనిమిదవ శతాబ్దంలో రూపొందించబడిందని అంటారు. మర్సియ రాజ్యంలో (ఇప్పుడు ఆ ప్రదేశం బ్రిటిష్ మిడ్లాండ్స్) ఆ గుర్తు తయారైంది. అమెరికా డాలర్ గుర్తు 1785లో ఆమోదించబడింది. యెన్ చిహ్నం 1871లోను, యూరో గుర్తు 1996లోను ఆమోదించబడ్డాయి. అదే తోవలో మరికొన్ని దేశాలు కూడా ప్రత్యేక గుర్తు కోసం ప్రయత్నాలు ప్రారంభించాయి. మూడేళ్ల క్రితం అటువంటి ప్రక్రియ ప్రారంభించిన రష్యా ఇంకా ఎటువంటి చిహ్నాన్నీ ఎంపిక చేయలేదు. తొలి కాగితపు కరెన్సీ వాడిన చైనా తన ప్రస్తుత కరెన్సీకి ఏకంగా మూడు చిహ్నాలు అమలు చేస్తోంది. అందులో యన్ ప్రాచుర్యం పొందింది.

మిగతా దేశాల కరెన్సీలకు గుర్తులు ఎప్పుడు ఆరంభమయ్యాయో ఇదమిద్ధంగా తెలియదు. అవి ఏ విధంగా రూపొందాయో కూడా సరిగా తెలియదు. పౌండ్, ఇటలీ లీరా గుర్తు లాటిన్ భాషలోని లిబ్రం నుండి ఆవిర్భవించిందని అంటారు. లిబ్రం అంటే బరువు. అదే విధంగా డాలర్‌కు మూలం స్పెయిన్ పెసో (S) నుండి

పుట్టిందని అంటారు.

ఈమధ్య కాలంలో కరెన్సీ గుర్తుగా ప్రాచుర్యంలోకి వచ్చింది యూరో. యూరో 13 ఐరోపా దేశాల అధికారిక మారకద్రవ్యం. ఐరోపా సమాఖ్యలో సభ్యులైన ఇంగ్లాండ్, డెన్మార్క్ మినహా ఆస్ట్రియా, బెల్జియం, ఫిన్లాండ్, ఫ్రాన్స్, జర్మనీ, గ్రీస్, ఐర్లాండ్, ఇటలీ, లక్సెంబర్గ్, హాలెండ్, పోర్చుగల్, స్లోవేనియా, స్పెయిన్ దేశాలు యూరోను ప్రవేశపెట్టాయి. సమాఖ్యలో సభ్యులు కానప్పటికీ వాటికన్ సిటీ, మొనాకో వంటి దేశాలు కూడా యూరోను ప్రవేశపెట్టాయి. యూరోను అధికారిక మారక ద్రవ్యంగా కలిగిన దేశాలను సంయుక్తంగా యూరోజోన్ అని సంబోధిస్తారు. 1999 జనవరి మూడవ తేదీన ఐరోపాలోని 11 దేశాల్లో కార్పొరేట్లు, పెట్టుబడుల మార్కెట్లలో యూరోను ప్రవేశపెట్టారు. మరో రెండేళ్లకు నాణేలు, నోట్లను సాధారణ చెలామణిలోకి వచ్చాయి. దానితో ఆస్ట్రియా షిల్లింగ్, బెల్జియం ఫ్రాంకు, ఫిన్లండ్ మర్కా, ఫ్రెంచి ఫ్రాంకు, జర్మన్ మార్కు, ఇటలీ లీరా, ఐర్లండ్ పంటు, లక్సెంబర్గు ఫ్రాంకు, హాలెండ్ గిల్డర్, పోర్చుగీసు ఎస్కుడో, స్పానిష్ పెసెటాలను చెలామణిలో నుండి తొలగించారు. విచిత్రమేమిటంటే, యూరో చిహ్నాన్ని డాలర్ గుర్తు వాడినంత విస్తృతంగా వాడకపోవడం!

అయితే రూపాయికి కొత్త చిహ్నం రావడం వల్ల మనకి పెద్దగా ఒరిగేదీ, మన ఆర్థిక వ్యవస్థకు అంతగా జరిగేదీ ఏదీ లేదని అంటున్నారు కొందరు. ఒక వస్తువుకు ఒక బ్రాండ్ కల్పించే ప్రయత్నంగా కొందరు దీన్ని కొట్టి పారేస్తున్నారు. గుర్తు వల్ల మాత్రమే ప్రపంచ దేశాలు మన ద్రవ్యాన్ని గుర్తించి, పెట్టుబడులు పెట్టేస్తాయనేది అత్యాశ. అసలు రూపాయి మారకం విలువ పెరగాలి. అలా జరిగితే తప్ప ఇటువంటి గుర్తులూ వగైరాల వల్ల ఉపయోగం లేదు.

### మన రూపాయి కథ

మన దేశంలో నాణేలకు చాలా ప్రాచీన చరిత్ర వుంది. వాటి వాడకం క్రీస్తుపూర్వం 6వ శతాబ్దం నుండీ ఉందని తేలింది. షేర్ షా సూరి మొదటి సారి రూపాయిని ప్రవేశపెట్టాడని అంటారు. అప్పటి ఆ రూపాయికి విలువ 40 రాగి నాణాలు. రూపాయి కాగితాలను మొదటగా ముద్రించినవారు బ్యాంక్ ఆఫ్ హిందూస్థాన్ (1770-1832), జనరల్ బ్యాంక్ ఆఫ్ బెంగాల్ అండ్ బీహార్ (1773-75) బెంగాల్ బ్యాంక్ (1784-91).

సంస్కృతంలో రూప్యకం అంటే వెండినాణెం. బ్రిటీష్ వారి కాలంలో రూపాయికి 16 అణాలు. ఒక్కో అణాకు 6 పైసలు లేదా 12 పైసలు. 1815 వరకు మద్రాసు ప్రెసిడెన్సీ ఫానం అనేది ద్రవ్యాన్ని చెలామణి చేసేది. 12 ఫానలు ఒక రూపాయికి సమానం.

19వ శతాబ్దంలోని బలమైన ఆర్థిక వ్యవస్థలు బంగారంపై ఆధారపడి వుండేవి. ఆ సమయంలో అమెరికాలోనూ, ఇతర ఐరోపా ఆక్రమిత దేశాల్లోనూ అపారమైన వెండి నిల్వలను కనుగొన్నారు. దాంతో బంగారంతో పోలిస్తే వెండి విలువ పడిపోయింది.

స్వాతంత్ర్యానికి ముందు తిరువాన్కూర్ రూపాయి, హైదరాబాద్ రూపాయి... ఇలా వివిధ ప్రాంతాల్లో వివిధ ద్రవ్యం ఉండేది. స్వాతంత్ర్యం వచ్చాక, వీటన్నిటినీ రద్దు చేసి భారత రూపాయిని దేశ వ్యాప్తంగా ప్రవేశపెట్టారు.

1957లో రూపాయికి 100 పైసలుగా నిర్ధారించి, ఈ పైసలను నయా (హిందీలో "కొత్త") పైసలుగా పిలిచారు. తర్వాతి కాలంలో నయా అనేది మరుగున పడిపోయింది. "డెనిష్ ఇండియన్ రూపాయి"ని 1845లోను, 1954లో "ఫ్రెంచి ఇండియన్ రూపాయి"ని, 1961లో "పోర్చుగీసు ఇండియన్ ఎస్కుడో"ను తొలగించి ఆ స్థానంలో భారత రూపాయిని ప్రవేశపెట్టారు. విభజన తరువాత మొదట్లో పాకిస్తాన్‌లో కూడా భారత రూపాయే వాడకంలో వుండేది. కాకపోతే, దానిపై వారి దేశపు ముద్ర వేసుకునేవారు. కొంతకాలం క్రితం వరకూ కువైట్, బహ్రెయిన్, కతార్, మలేషియా దేశాల్లో కూడా భారత రూపాయినే అధికారిక ద్రవ్యంగా వాడేవారు. దేశం బయట చెలామణి కోసమై, ప్రత్యేకంగా గల్ఫ్ రూపీని భారత ప్రభుత్వం ప్రవేశపెట్టింది. బ్రిటీష్ వారి హయాంలో తూర్పు ఆఫ్రికా, ఆసియాలో రూపాయి చెలామణి అయ్యేది. ఒమన్, కతార్, యుఏఇ లలో 1966 వరకూ మన రూపాయే నడిచేది. కువైట్‌లో 1961 వరకూ, బహ్రెయిన్‌లో 1965 వరకూ కూడా రూపాయే నడిచేది. మన RBI కూడా 1947 వరకూ బర్మాకి బ్యాంకర్‌గా వుండేది. ఈ నాటికీ పశ్చిమ లండన్‌లోని సౌతాల్, కెనడా లోని బ్రాంప్టన్ వంటి కొన్ని చోట్ల మన రూపాయి చెలామణి అవుతుంది. ★

## రూపాయి గుర్తు ఎంపికైందిలా...

మన రూపాయికి గుర్తు సూచించమని అడిగితే ప్రభుత్వానికి 3,000 ఎంట్రీలు అందాయి. రిజర్వ్ బ్యాంక్ డిప్యూటీ గవర్నర్ నాయకత్వంలోని జ్యూరీ వీటిని పరిశీలించింది. వీటిని వడపోసి ఐదు గుర్తులను ఎంపిక చేసి కేంద్ర ప్రభుత్వానికి అందించింది. అంటే అంతిమ నిర్ణయం చేయాల్సిన బాధ్యత కేంద్రానిదే. పాకిస్తాన్, నేపాల్, శ్రీలంక, ఇండొనేషియాల్లో కూడా రూపాయి వాడుకలో వుండడంతో మన రూపాయికో ప్రత్యేకత వుండాల్సి వచ్చింది. పైగా దీన్ని మీడియాలోను, పత్రికల్లోను, సాఫ్ట్ వేర్ కంపెనీల్లోను సులభంగా రాసుకునేలా వుండాలి. అంతేకాక ఇతర కరెన్సీ గుర్తులకులాగే కంప్యూటర్ కీబోర్డులో సులభంగా రాసుకునే వీలు కూడా వుండాలి. చర్చోపచర్చలు, పరిశీలనల అనంతరం ఒక గుర్తును ఎంపిక చేసింది మన ప్రభుత్వం. అప్పుడు దేశవ్యాప్తంగా ఒకటే ప్రశ్న తలెత్తింది. ఎంపికైన రూపాయి గుర్తును తయారుచేసింది ఎవరు? అని. ఐఐటి పోస్ట్ గ్రాడ్యుయేట్ విద్యార్థి డి.ఉదయ కుమార్‌కి ఆ అవకాశం లభించింది. అతను ఈ గుర్తును మూడు రంగుల్లో తయారుచేశాడు. వాస్తవానికి ఇతను పాతికపైగా డిజైన్లు తయారుచేశాడు. కాకపోతే ప్రతి ఒక్కరు రెండు ఎంట్రీలను మాత్రమే పంపేందుకు వీలుంది. దాంతో అతను నాలుగు చిహ్నాలను ఎంపిక చేసి పంపాడు. దేవనాగరి లిపి, రోమన్ లిపి కలిపి ఇతను రూపొందించిన గుర్తు చివరకు ఎంపికైంది. అందుకు ఉదయ్ సంతోషం అంతా ఇంతా కాదు. తన పేరు భారత చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుందన్న ఆనందం ఒకవైపు. మరొకవైపు విజేతలకు అందించే 2.5 లక్షల నగదు బహుమతి కూడా ఎంట్రీలు పంపడానికి ప్రేరణనిచ్చిందంటాడు ఉదయ్.




ఉదయ్

## కవలలు ఎవరోచ్

బుజ్జాయిలూ...ఇక్కడ చూడ్డానికి అంతా ఒకేలా కనిపిస్తున్నారా? కాకపోతే ఇద్దరు మాత్రమే అచ్చు గుద్దినట్టు ఒకేలా వున్నారు. మరి వారెవరో గుర్తించి చెప్పండి.

## నేర్చుకుందాం



## రంగులు అద్దేద్దాం

## మొత్తం ఎన్ని గుర్రాలు?

ఇక్కడ కొన్ని గుర్రాలు ఒక చోట నిలబడి పిచ్చాపాటి మాట్లాడుకుంటున్నాయా! అయితే అవి మొత్తం ఎన్నో చెప్పుకోండి చూద్దాం.

## కనిపెట్టేస్తారా?

**బు**జ్జాయిలూ... మీకు కొంగ, నక్క కథ తెల్సు కదా. అందులో ఒక దృశ్యం మీ ముందుంది. ఇందులో పది బొమ్మలున్నాయి. అవేంటంటారా? కొన్ని ప్రాణులు, తిండి పదార్థాలు, వస్తువులు. అవేంటో కింద వున్నాయి. వాటిని చదువుకొని బొమ్మలో గుర్తించి సున్నా చుట్టండే. baseball cap, turtle, fish, duck, needle, nail, ice-cream cone, butterfly, boot, spoon, cane, ring, and scissors.

## చెంచాలు చూశారా?

**హా**య్...హలో...ఏం చేస్తున్నారు? చాలా బిజీగా వున్నారా? ఐతే ఒకే ఒక్క నిముషంలో చేయాల్సిన పని ఒకటి చెప్తాం. చేసేస్తారా? ఇదిగో ఈ బొమ్మలో ఓ బుజ్జి మూషికంగాడు వున్నాడుకదా. వాడి దగ్గర పది స్పూన్లు వుండాలంట. కానీ సరిగ్గా తినే సమయానికి ఒక్కటి కూడా కనిపించడంలేదని బుర్ర గోక్కుంటున్నాడు. మీరు కాస్త వెతికిపెట్టొచ్చుకదా. అదీ నిముషంలో. మరి రెడీనా. పెన్సిల్ తీసుకొని చెంచా చుట్టూ సున్నా చుట్టండే.

## ఆమె ఎక్కడో!

**చి**న్నారులూ...ఇక్కడో చలాకీ ఏనుగు వుంది కదా. మరి దీని యజమాని కనిపించిందా? లేదా? అయితే మరి కనిపెట్టండీ. తెలీకపోతే మా సమాధానం చూడండి.

## బుజ్జి భానుడు కొండెక్కాలంటే...

**బు**ల్లి సూర్యుడు కొండెక్కాలంటే... ఏ మార్గంలో వెళ్లాలి? మరి కనిపెట్టండి.



# మాటల కోట - 10

రూపకల్పన : వెంకట సుబ్బారావు కావూరి

| | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|
| 1 | | 2 | ■ | 3 | | 4 | | ■ |
| | ■ | 5 | 6 | | ■ | | ■ | 7 |
| 8 | 9 | ■ | | ■ | 10 | | 11 | |
| ■ | 12 | 13 | | ■ | | ■ | 14 | |
| 15 | ■ | | ■ | 16 | | ■ | | ■ |
| 17 | 18 | ■ | 19 | | ■ | 20 | ■ | 21 |
| ■ | 22 | 23 | | | ■ | 24 | | |
| 25 | ■ | 26 | | ■ | 27 | | ■ | |
| 28 | | | | ■ | 29 | | | |

**నిలువు :**

1. పరిశోధనాత్మక గ్రంథం 'రాముడికి సీత ఏమవుతుంది?' రచయిత (3)
2. సన్యాసి (2)
3. అనుకూలం (2)
4. మార్కాపురం దీనికి ప్రసిద్ధి (3)
6. ఉప్పు సత్యాగ్రహం రోజుల్లో పుట్టిన హేతువాది గోరా కుమారుడు (3)
7. స్థానికుడు కాదు. ఎక్కడివాడో గజిబిజిగా ఉన్నాడు పాపం (3)
9. నూరు, అంటే రుబ్బటమేనా? పది పదులు (2)
10. కోరిక (3)
11. కుదువ, తనఖా (3)
13. అచ్చ తెనుగు నాన్నోయ్! తిరగబడ్డావా? (2)
15. సంస స్కృత భూమి లెండి (2)
16. పూర్వ రోం సామ్రాజ్యంలో ఎదురు తిరిగిన బానిసల్ని దీనికి వేలాడగట్టి చంపేవారు (3)
18. నూలు వడకటం దీంతోనే. అన్నట్లిది స్వాతంత్ర్యోద్యమ సాధనం కూడా (2)
19. అర్హతున్నా లేకపోయినా సినిమా, రాజకీయ రంగాల్లో వీళ్లదే హవా (4)
20. ఇవాళ ఏ నోటా వినపడని వీధి ప్రారంభం, మొదలు (4)
21. వాదించు, బుకాయించు, ఒప్పించే ప్రయత్నం (4)
23. కథలేగానీ మాట్లాడే పదం (3)
25. బృందం, అల్లరి గుంపు (2)
27. అసలే ముక్క. అందులోనూ "లం" ఎగిరిపోయెనే! (2)

**అడ్డం**

1. కారులో షికారుకెళ్లే ... సినీ గీత రచయిత. కొందరనుకున్నట్లు శ్రీశ్రీ కాదు. మనసుపడి రాశాడు పాపం (3)
3. వామనుడితో సంబంధమే లేని సంప్రదాయేతర రాజకీయ పక్షం (4)
5. నువ్వులు (3)
8. ఘన, వాయువులు కాదు. ద్రవించునది (2)
10. దుర్మార్గుడు, గూండా (4)
12. కుట్టు పరికరం. పెద్ద సూది (3)
14. తిరగబడిన ప్రయాణం, చేరిక (2)
16. నిందితుడికి వేసేది (2)
17. పగలు కాదు అటు నుంచి మరొకటి (2)
19. దాన్దుంపతెగ, మూడు నిలువు లోదే ఇక్కడా వాలింది (2)
22. ఇవ్వబోతే ఏడిపించి, తీసుకుంటే ఆనంద పరిచే తిరగబడిన వరం. కన్యాశుల్కానికి తర్వాతి పరిణామం (4)
24. గోల (3)
26. ఆడపిల్లకదా అటునుంచి వచ్చింది (2)
27. స్థితి, పది కూడా. అయితే తిరగబడింది సుమా! (2)
28. కవలలు కాదు. పూలు. గందరగోళంగా సర్దుకున్నాయిక్కడ (4)
29. లెక్కలేని. అందుకనే కకావికలమయింది (4)

**మాటలకోట - 9 జవాబు**

| | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|
| 1 పె | ళ్లి | 2 చే | 3 సి | చూ | 4 డు | ■ | 5 అ | 6 ప్ప |
| నం | ■ | 7 నే | త్రం | ■ | 8 లు | 9 కు | రు | ఉ |
| ■ | 10 రా | త | ■ | ■ | 11 త | రు | గు | ■ |
| 12 త | మా | ■ | 13 వా | న | ■ | పాం | ■ | 14 ము |
| 15 న | య | 16 నం | ■ | 17 క | 18 ప | డ | ■ | న్నా |
| ■ | 19 ణం | త | రు | ■ | 20 చ | వు | లూ | రు |
| 21 జా | ■ | అ | ■ | 22 దు | నం | లు | ■ | ■ |
| 23 బా | 24 ట | ■ | 25 జా | క్షా | ■ | ■ | 26 చే | 27 రి |
| 28 లి | మా | ■ | 29 రు | ణం | ■ | 30 చ | దు | వు |

# గడసరి భార్య

చాలాకాలం క్రితం ఓ కుగ్రామంలో ఓ భార్యభర్త ఉండేవారు. భర్త పొలం పనులు చూసుకునేవాడు. భార్య ఇంటి పనులు, వంట పనులు చేసుకునేది. ప్రతిరోజు భర్త తెల్లవారగానే చద్దన్నం తిని పొలానికి బయలుదేరేవాడు. భార్య ఇంటి పనులు, వంటపని పూర్తి చేసుకుని భర్తకు సద్ది కట్టుకుని గంపలో పెట్టుకుని పొలానికి వెళ్లేది. పొలంలో ఓ చెట్టు నీడన కూర్చుని కడుపు నిండా తిని, కాసేపు హాయిగా కబుర్లు చెప్పుకునేవారు. మళ్లీ భర్త పొలం పనుల్లో పడితే భార్య వంటకు పొయ్యిలోకి కావలసిన పుల్లల్ని ఏరుకుని మోపుకట్టి నెత్తిమీద పెట్టుకుని ఇంటికి తిరిగొచ్చేది.

ఓరోజు భర్త యథాప్రకారంగా పొద్దున లేచి సద్దన్నం తిని పొలానికి వెళ్లాడు. భార్య కసువు పనులు చేసుకుని అన్నం వండడానికి గిన్నెలో నీళ్లు తీసుకుని పొయ్యి మీద పెట్టింది.

అదే సమయంలో "చీరలమ్మా... చీరలు... " అంటూ వీధిలోంచి చీరలమ్మే వాడి కేకలు వినిపించాయి. ఆ కేకలకు రైతు భార్య కళ్లు తళుక్కుమన్నాయి. రంగురంగుల చీరలు కళ్లముందు కదిలాయి. మనసు ఉండబట్టలేక బయటకు పరుగుతీసింది.

అప్పటికే ఇరుగుపొరుగు ఆడవాళ్లు చీరలమ్మేవాడి చుట్టూ చేరి "ఆ చీర చూపించు... ఈ చీర చూపించు" అంటూ బేరాలు ఆడుతున్నారు.

చీరల వాడు ఒక్కొక్క చీర గురించి వర్ణిస్తూ చూపించసాగాడు. ఆడవాళ్లు చీర తర్వాత చీరచూస్తూనే వున్నారు.

గంటలు ఇట్టే గడిచిపోయాయి.

చీరలు చూడడంలో మునిగిన ఆ రైతు భార్య వంట సంగతే మరిచిపోయింది. నడినెత్తి మీద సూర్యుడు చుర్రుమని కాల్చడంతో మధ్యాహ్నమయిందని గ్రహించి చీరల్ని వదిలి కంగారుగా ఇంట్లోకి పరుగెత్తింది.

ఇంట్లోకి వచ్చి చూస్తే పొయ్యి మీద పెట్టిన నీళ్లగిన్నె అలాగే వుంది. పొయ్యి వెలిగించకపోవడం చూసి నాలుక కరుచుకుంది. ఇప్పుడేం చేయాలి దేవుడా అంటూ ఆలోచనలో పడింది.

కొద్ది నిమిషాల తర్వాత ఆమె మనసులో మెరుపులా ఓ ఆలోచన వచ్చింది.

వెంటనే బుట్ట తీసుకుని గిన్నెలో పావు బియ్యం పోసింది. మరో గిన్నె తీసుకుని అందులో వంకాయలు, ఓ రెండు పచ్చిమిరపకాయలు, ఉప్పు, పప్పు పెట్టుకుని బుట్ట నెత్తిమీద పెట్టుకుని పొలానికి బయలుదేరింది. భోజనాల సమయం దాటిపోవడంతో పొలం పనుల్లో అలసిపోయిన ఆమె భర్త అప్పటికే ఆకలితో నకనకలాడుతున్నాడు.

భార్యను చూడగానే "పొద్దుట్నించి పొలంలో పనులు చేసి అలసిపోయాను. ఆకలితో అల్లాడుతున్నాను. ఇప్పటిదాక ఇంట్లో ఏం చేస్తున్నావే?" అని కోపంతో రంకెలు వేశాడు.

ఆ మాటలకు రైతుభార్య "నీవు పొలంలో పనులు చేస్తుంటే నేను ఇంట్లో పనులు చేస్తున్నాను. అంతేకానీ పనీపాట లేక ఇంట్లో తైతక్కలాడుతున్నానా? అందులోనూ ఈ రోజు సోమవారం. చక్కగా తలంటుకుని పూజ చేసుకుని వంట చేసేసరికి ఆలస్యం అయింది" అంది భార్య.

"ఇక్కడ నేను ఆకలితో చస్తుంటే నీకు పూజలు ఎక్కువయ్యాయా? భలే చేశావులే పూజలు..." అంటూ ఇంకా ఏదో అనబోయాడు.

"ఏంటి? నా పూజను ఎగతాళి చేస్తావా? నా భక్తినే అనుమానిస్తావా? నేను నిజమైన భక్తురాలినే అయితే ఈ గిన్నెలోని అన్నం బియ్యంగాను, బేడలు బేడలుగాను, వంకాయలు వంకాయలుగాను, ఉప్పు ఉప్పుగాను మారాలి" అంది రైతు భార్య కోపాన్ని నటిస్తూ బుట్టను కిందికి దించి.

రైతు బుట్టలోని గిన్నెల మీది మూత తీసి చూశాడు.

ఓ గిన్నెలో బియ్యం.

ఓ గిన్నెలో బేడలు, వంకాయలు, ఉప్పు.......

అమాయకుడైన ఆ రైతు గుండె గుభేలుమంది.

తన భార్య మహా భక్తురాలని, ఆమె మాట ప్రకారమే గిన్నెలోని వస్తువులు మారాయని అనుకున్నాడు.

ఆమెకు కోపం తెప్పించి చాలా తప్పు చేశానని అనుకున్నాడు.

వెంటనే భార్యను క్షమించమని బతిమాలాడు.

గడసరిభార్య గుంభనంగా నవ్వుతూ మగడిని క్షమించింది.

ఆ రోజు నుండి రైతు భార్యను ఒక్క మాట అనలేదు. అలాగని ఆమె ఏనాడూ వంట చేయడం మరువలేదు. అయితే తర్వాత కొద్దిరోజులకు అసలు విషయం తెలిసి నవ్వుకున్నాడు రైతు.

- రంగనాథ రామచంద్రరావు



# ఆహా ఏమి ఆర్టు!

కొంత మంది చెయ్యి తగిలితే చాలు. అద్భుతాలే జరుగుతాయి. ఈ మాటతో విభేదించేవారుండరేమో! కావాలంటే చూడండి ఈ అద్భుత కళాఖండాలను. అన్నీ మనకు బాగా తెల్సిన కూరగాయలు, పళ్లు, ప్రాణులతో చేసినవే. బఠాణీలను ఒద్దిగ్గా అమర్చితే ద్రాక్షగుత్తి. టమోటాలను నైస్‌గా కోసి అలంకరిస్తే పీత. బీట్‌రూట్ ముక్కల మీద అందంగా ఉల్లి ముక్కలు పెడితే చేప. దోరగా మగ్గిన బొప్పాయి పండును సన్నగా కోసి గుండ్రంగా చుడితే నోరూరించే రోజా. కాల్చిన మొక్కజొన్న గింజలను ఒద్దికగా సర్దితే మార్జాలం. తాజా ముల్లంగిని సన్నసన్నటి రేకల్లా కోసి ఒకచోట చేర్చితే తెల్లటి చేమంతులు. దోసకాయ ముక్కలను వైనంగా కోసి అమర్చితే మీనం....
అదిరిపోతున్నాయా! నోరూరిస్తున్నాయా!!
చూస్తుంటేనే ఇలా వుందే...
ఇంక తింటే ఎలా వుంటుందో?